విశాలాంధ్ర

విశాలాంధ్ర
గుంటూరు జిల్లా

హైకోర్టు ప్రధాన న్యాయమూర్తికి శుభాకాంక్షలు

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: హైకోర్టు వద్ద రాష్ట్ర హై కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్‌కి శుక్రవారం ఉదయం జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి, ఎస్పీ ఆరీఫ్ హఫీజ్ గౌరవ సూచకంగా పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

కార్యాలయానికి కంప్యూటర్ల వితరణ

విశాలాంధ్ర-తాడేపల్లి : ఎంటీఎంసీ పరిధిలోని తాడేపల్లి తహశీల్దార్ కార్యాలయానికి రోటరీ క్లబ్ ఆఫ్ తాడేపల్లి ఆధ్వర్యంలో కోశాధికారి గోపు నాగ రాజేష్ ఆర్థిక సహాయంతో శుక్రవారం సుమారు రూ.50 వేల విలువగల 2 కంప్యూటర్లు, 1 ప్రింటర్‌ను తాడేపల్లి తహశీల్దార్ మర్రెడ్డి నాగిరెడ్డికి అందజేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ తాడేపల్లి అధ్యక్షులు కిరణ్ పరుచూరి, కోశాధికారి గోపు నాగ రాజేష్, సభ్యులు మున్నంగి వివేకానంద రెడ్డి, కాట్రగడ్డ శివన్నారాయణ, శెట్టి రామకృష్ణ, ఆర్.సుకుమార్ రెడ్డి, కె.గోపిచంద్ రెడ్డి, గోపు ప్రణీత్ తదితరులు పాల్గొన్నారు.

ఆధునికీకరణ దిశగా అహోబిల దేవాలయం

గుంటూరు: శ్రీ అహోబిల మఠం పరంపరాధీన శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం ఆధునిక సాంకేతికత దిశగా అడుగులు వేస్తున్నది. ఏటా లక్షల్లో విచ్చేస్తున్న భక్తులకు మెరుగైన సేవలు అందించడం కోసం ఆలయ పరిసరాల శుభ్రత, భక్తుల భద్రత కోసం ఆలయ పరిపాలనలో పారదర్శకత, జవాబుదారీతనం పెంపొందించడం కోసం ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించాలని పీఠాధిపతి శ్రీ రంగనాథ యతీంద్ర మహాదేశికుల వారు నిర్ణయించారు. ఎంటర్ప్రైజ్ రిసోర్సు ప్లానింగ్ (సంస్థ వనరుల ప్రణాళిక) ద్వారా ఆలయ వ్యవహారాలన్నింటిని మొత్తం మూడు దశలలో పూర్తిగా డిజిటలైజ్ చేయనున్నారు. మొదటి దశలో వెబ్సైట్ రూపొందించి భక్తులు ఆన్లైన్‌లో సేవల నమోదు, కార్యాలయ వ్యవహారాలన్నీ ఆన్లైన్‌లో జరుపుకునే విధంగాను, ఎలెక్ట్రానిక్ భద్రత వ్యవస్థలను ఏర్పాటు చేసే పనులను పూర్తిచేస్తారు.

శ్రీనివాస్‌కు పీహెచ్‌డీ ప్రదానం

విశాలాంధ్ర-గుంటూరు : ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ ఎడ్యుకేషన్ విభాగంలో పరిశోధన గ్రంథాన్ని సమర్పించిన మద్దు శ్రీనివాస్‌కు పీహెచ్‌డీ డిగ్రీని ప్రదానం చేసినట్లు పరిశోధనల సమన్వయకర్త డాక్టర్ పి.కిరణ్మయి శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. శ్రీనివాస్ ఆచార్య టి.స్వరూపారాణి పర్యవేక్షణలో పరిశోధనా గ్రంథాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా పలువురు పరిశోధకులు, అధ్యాపకులు, విద్యార్థులు శ్రీనివాస్‌కు అభినందనలు తెలియజేశారు.

రాష్ట్ర సదస్సు జయప్రదం చేయాలి

విశాలాంధ్ర-పెదకాకాని : ఆంధ్రప్రదేశ్ రైతు సంఘాల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో పెదకాకాని సీపీఐ కార్యాలయంలో గోడపత్రిక ఆవిష్కరణ జరిగింది. పొన్నూరు నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి పుప్పాల సత్యనారాయణ అధ్యక్షత వహించగా గుంటూరు జిల్లా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కార్యదర్శి పచ్చల శివాజీలు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కర్షక, కార్మిక వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ రాష్ట్రంలో ఉన్న అన్ని కర్షక, కార్మిక సంఘాలు 30వ తేదీ విజయవాడ సిద్ధార్థ ఆడిటోరియంలో జరుగు సదస్సు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. రైతులకు కనీస మద్దతు ధర కల్పించాలని స్వామినాథన్ కమిటీ ఆధారంగా అప్పుల ఊబిలో కూరుకుపోయిన రైతాంగానికి రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేయాలని, నూతన విద్యుత్తు సంస్కరణల పేరుతో మోటార్లకు మీటర్లు పెట్టే విధానం రద్దు చేయాలన్నారు. గుంటూరు జిల్లా రైతు కూలీ సంఘం సహాయ కార్యదర్శి దానబోయిన భాస్కర్‌రావు మాట్లాడుతూ ప్రధానమంత్రి మోదీ అవలంబిస్తున్న రైతాంగ, కార్మికుల వ్యతిరేక విధానాలను ఎండగట్టి ఇంటికి పంపేందుకు ప్రజలందరూ సమాయత్తం కావాలని పిలుపునిచ్చారు. ఈ సదస్సులో ఏఐకేఎస్ జాతీయ కార్యదర్శి అతుల్ కుమార్ అంజన్, ఉపాధ్యక్షులు హనుమాన్ మొల్ల శంకర్ గోస్, రైతు సంఘాల సమన్వయ కమిటీ రాష్ట్ర కన్వీనర్ వడ్డే శోభనాధీశ్వర రావు, రామిందర్ సింగ్ పాటియాలా సుఖపాల్ సింగ్ కైరా, అశోక్ గయాల్, రాజారాం సింగ్, పీవీ సుందర రామరాజు, బి.వెంకట్, ఆర్.చంద్రశేఖర్ లాంటి జాతీయ నాయకులు పాల్గొంటారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కంతేటి ఎలమందరావు మాట్లాడుతూ 30న విజయవాడలో జరిగే రైతాంగ సదస్సులో తాము కూడా పాల్గొంటామని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో కేతినేని అగస్టీన్, గోపి, సుబ్బారావు, కోటేశ్వరరావు, సుభాని, శివయ్య తదితరులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, **RAMADEVI CHALLA** (Old Name) W/o. **MODUGULA GOPALA KRISHNA REDDY**, R/o. D.No.3-28-18/125A, Rajendra Nagar 2nd Line, Guntur, Guntur District - 522006, Andhra Pradesh, have changed my name to **VENKATA RAMADEVI MODUGULA.** Hereafter my name is known as **VENKATA RAMADEVI MODUGULA.**

బహిరంగ ప్రకటన

నా క్లయింట్ అయిన రెప్కో హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ తెనాలి వారి తరుపున బ్రాంచ్ మేనేజర్ గారి సంజాయిషీ ప్రకారం యావన్మందికీ తెలియ చేయునది ఏమనగా!

ఈ దిగువ షెడ్యూల్ దాఖలా ఆస్తులను తెలంగాణ రాష్ట్రం, మల్కాజ్ గిరి, ప్లాట్ నెం: 432, ప్రగతినగర్ కాపురస్తులు **1) కొల్లి శ్రీనివాస రెడ్డి, 2) కొల్లి అశ్విని రాజశ్రీ, 3) కొల్లి బ్రహ్మా రెడ్డి** మరియు **4) కొల్లి వెంకట సుబ్బమ్మ** గారలు నా క్లయింట్ కు తనఖాగా ఉంచి ఋణ సౌకర్యంను అభ్యర్థించగా, నా క్లయింట్ మంజూరు చేసి వున్నారు. కావున ఎవరికైనా ఏవిధ మైన అభ్యంతరం వగైరాలు వున్న యెడల నాకు గాని, నా క్లయింట్ గాని ఈ ప్రకటన వెలువడిన తేది నుండి వారం రోజులు లోగా లిఖిత పూర్వకంగా వ్రాతపూర్వకమైన ఆధారాలతో క్రింద చిరునామాకు సంప్రదించవలెను. గడువు తరుపరి వచ్చిన అభ్యంతరములు నా క్లయింటును బైండు చేయజాలవు, మరియు నిర్వివాద, నిష్పేచీ ఆస్తులుగా భావించబడును. **షెడ్యూలు-1: (ద.నెం:1635/2021 యస్.ఆర్.ఓ.. కొల్లిపర)** : గుంటూరు డి., కొల్లిపర సబ్.డి.,బొమ్మువానిపాలెం గ్రామ సర్వే నెం: 140లో య.4-35 సెంట్లు, 1వ బ్లాక్, డోర్ నెం:1-87 గల చ.గ.92 లు ఇంటి స్థలం, అందలి ఇల్లుకు హద్దులు: **తూర్పు:** పంచాయతీ బజారు, **దక్షిణం:** జాయింటు భూమి, **పడమర:** కొల్లి వెంకటేశ్వర రెడ్డి భూమి, **ఉత్తరం:** కొల్లి బ్రహ్మా రెడ్డి ఇంటి గోడ (ఋణగ్రహీత), **షెడ్యూలు-2: (ద.నెం: 211/2016 'బి-షెడ్యూలు, 2వ అయిటం'** యస్.ఆర్.ఓ.. కొల్లిపర : గుంటూరు డి.,కొల్లిపర సబ్.డి., బొమ్మువానిపాలెం గ్రామ సర్వే నెం:140లో య.4- 35సెంట్లు,1వ బ్లాక్, డోర్ నెం: 1-98 గల చ.గ.92 లు ఖాళీ స్థలమునకు హద్దులు: **తూర్పు:** పంచాయతీ బజారు, **దక్షిణం:** కొల్లి శివమ్మ స్థలం, **పడమర:** కొల్లి వెంకటేశ్వర రెడ్డి స్థలం, **ఉత్తరం:** కొల్లి పిచ్చి రెడ్డి స్థలం.

K.హరికృష్ణ, అడ్వకేటు,
డోర్ నెం: 22-7-15, కొత్తపేట,
తెనాలి, గుంటూరు, సెల్: 9440751659

ఈ వంతెనకు మోక్షం ఎప్పుడు...?

- శిథిలావస్థలో కొమ్మమూరు కాలువ పై వంతెన
- అధికార, ప్రతిపక్షపార్టీలవి ఆర్భాటాలే..
- ఒక్క అడుగు కూడా ముందుకు వెళ్లని పరిస్థితి

కొమ్మమూరు కాలువ పై శిథిలావస్థలో ఉన్న వంతెన

విశాలాంధ్ర-చేబ్రోలు: ప్రజల సంక్షేమం కోసం పని చేయాల్సిన ప్రజా ప్రతినిధులు ఆర్భటాలకు పోతున్నారే కానీ అసలు పనులు చేయటం లేదని స్థానిక ప్రజలు, ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బ్రిటిషు కాలం నాటి వంతెన శిథిలావస్థకు చేరి ఆందోళన కరంగా మారింది. చేబ్రోలు శివారులోని కొమ్మమూరు కాలువపై అప్పటి బ్రిటిషు ప్రభుత్వం సుమారు వందేళ్ల క్రితం నిర్మించిన వంతెన నేడు శిథిలావస్థకు చేరింది. ఈ వంతెన గతంలో కూలిపోయి లారీలు కాలువలో పడిన సంఘటనలు ఉన్నాయి. అప్పటి ప్రభుత్వం తాత్కాలికంగా మరమ్మతులు చేయించి చేతులు దులుపుకుంది. టీడీపీ ప్రభుత్వంలో వంతెన నిర్మాణానికి నిధులు మంజూరు చేయించామని అప్పటి వరకు తాత్కాలిక ఇనుప వంతెన నిర్మిస్తున్నామని ప్రకటించి కొన్ని పనులు చేశారు. చివరకు ఏ పని చేయకుండానే వారు వెళ్లిపోయారు. తిరిగి వైసీపీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి వేసవి కాలం వచ్చే వరకు నిధులు మంజూరు చేయించామని ప్రభుత్వ పెద్దలు ప్రకటిస్తున్నారే కానీ పనులు ప్రారంభించటం లేదని స్థానిక ప్రజలు వాపోతున్నారు.

వంతెన కూలితే...

కొమ్మమూరు కాలువపై ఉన్న వంతెన కూలితే ప్రయాణికులు, రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడాల్సి వస్తుందని వాపోతున్నారు. చేబ్రోలు శివారులో కొమ్మమూరు కాలువ(మద్రాసు కాలువ) పై వంతెన నుంచి నిత్యం వందల సంఖ్యలో వాహనాలు ప్రయాణాన్ని సాగిస్తున్నాయి. గుంటూరు నుంచి పొన్నూరు, బాపట్ల, చీరాల, ఒంగోలు, చెన్నై వరకు, చందోలు, చెరుకుపల్లి, భట్టిప్రోలు, రేపల్లె, అవనిగడ్డ వరకు నిత్యం రోడ్డు మార్గంలో సరుకులు రావాణా జరుగుతోంది. ఈ మార్గలలో ఆర్టీసీ సంస్థ బస్సులు కూడా నడుపుతోంది. చేబ్రోలులోని రైతులకు చెందిన వందల ఎకరాల పొలం వంతెనకు అటువైపు ఉండటంతో రైతులు కూడా నిత్యం ఈ మార్గం నుంచే రాకపోకలు సాగిస్తున్నారు. ఇటువంటి అత్యవసరమైన వంతెన నిర్మాణంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు ఎందుకు అలసత్వం వహిస్తున్నారో అర్థంకానీ మిలియం డాలర్ల ప్రశ్నగా మారింది. ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు స్పందించి చేబ్రోలు వద్ద ఉన్న వంతెనను నిర్మించి ప్రయాణికులకు, రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చేయాలని వారు కోరుతున్నారు.

వంతెన కింద ఇనుప రాళ్లు బయట పడిన దృశ్యం

మణిపూర్ దోషులను శిక్షించాలి: జంగాల

విశాలాంధ్ర-ప్రత్తిపాడు : మణిపూర్‌లో గిరిజన మహిళలను నగ్నంగా ఊరేగించి అత్యాచారం చేసిన వ్యక్తులను కఠినంగా శిక్షించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్ కుమార్ డిమాండ్ చేశారు. సీపీఐ ప్రత్తిపాడు నియోజవర్గ సమితి ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ సెంటర్ అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా జంగాల మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వాన్ని వెంటనే బర్తరఫ్ చేయాలని మణిపూర్ అల్లర్లపై స్పందించేందుకు ప్రధానికి తీరికలేకపోవడం దారుణమన్నారు. మణిపూర్‌లో అల్లర్లు ప్రారంభమైన తర్వాత 16 దేశాల్లో ప్రధాని నరేంద్ర మోదీ పర్యటించారని, విదేశాలకు వెళ్లే తీరిక ఉన్న ప్రధానికి మణిపూర్ అల్లర్లపై దృష్టి పెట్టేందుకు తీరికలేకపోవడం దారుణమని దుయ్యబట్టారు. గిరిజన మహిళలను వివస్త్రలను చేసి ఊరేగించిన దురాగతం వెలుగులోకి వచ్చిన తర్వాత సుప్రీంకోర్టు స్పందించడంతో ప్రధాని నోరు విప్పారని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కార్యదర్శి రామిశెట్టి ఆదేశ్వరరావు, సహాయ కార్యదర్శి ఎస్.అంజిబాబు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కొల్లి రంగారెడ్డి, సీపీఐ జిల్లా సమితి సభ్యులు వి.రమణ, పోతురాజు లక్ష్మీనారాయణ, పార్టీ కార్యకర్తలు ప్రభాకర్, హరిబాబు, పి.రమణ పాల్గొన్నారు.

పంట పొలాల్లో టీడీపీ రైతు విభాగం నిరసన

విశాలాంధ్ర-తాడేపల్లి : పంట నష్టపోయిన రైతులకు ఉచితంగా వరి విత్తనాలు, రూ.20 వేలు ఆర్థిక సహాయం వెంటనే అందజేయాలని మంగళగిరి నియోజకవర్గ టీడీపీ రైతు విభాగం నాయకులు డిమాండ్ చేశారు. అధిక వర్షాల కారణంగా చిర్రావూరులో నీట మునిగిన వరి, పసుపు పంట పొలాలను శుక్రవారం రైతులతో కలిసి పరిశీలించారు. ప్లకార్డులు ప్రదర్శిస్తూ నీటి మునిగిన పొలాల్లో నిరసన తెలియజేశారు. ఇప్పటికే ఎకరా వరి పంటకు రూ.10 వేలు ఖర్చు అయిందని, తిరిగి మరల వరి వేసుకోవాలంటే 20 రోజుల సమయం పడుతుందని, అలాగే పసుపు పంటకు రూ.60 వేలు ఖర్చు అయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక ఎమ్మెల్యే, అధికారులు కానీ ఇప్పటి వరకు పంటలను పశీలించలేదని రైతులు వాపోయారు. ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని కోరారు. టీడీపీ రైతు విభాగం గుంటూరు పార్లమెంట్ అధ్యక్షులు కళ్ళం రాజశేఖర్ రెడ్డి, తాడేపల్లి మండల టీడీపీ అధ్యక్షులు అమరా సుబ్బారావు మాట్లాడుతూ అకాల వర్షాల వల్ల రైతులు పూర్తిగా నష్టపోయారని అన్నారు. ఈ కార్యక్రమంలో బొంతు శివ సాంబిరెడ్డి, బుర్రముక్క శ్రీనివాసరెడ్డి, కొల్లి శేషు, బుర్రముక్కు శ్రీనివాసరెడ్డి, దొప్పలపూడి జ్యోతిబసు, శివారెడ్డి, నల్లిబోయిన శ్రీను, పఠాన్ జానీ ఖాన్, పోకల పాములు, నూతక్కి నాగేశ్వరరావు, దేవబత్తిన శ్రీనివాసరావు, మొక్కపాటి మధు, కానుగోలు కోటేశ్వరరావు, షేక్ నాగుల్, కంచర్ల రంగారావు, శంకర్ శెట్టి పిచ్చియ్య, అక్కరశెట్టి చిన్నబ్బాయి, మేకల మహేశ్వరరావు, నన్నపనేని అర్జున్, మానేపల్లి కిరణ్, పోకల వెంకటేశ్వరరావు, వెలువోలు కిరణ్, కోరా సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసర సరుకుల వితరణ

విశాలాంధ్ర-మంగళగిరి : జనసేన పార్టీ రాష్ట్ర చేనేత వికాస విభాగం చైర్మన్ మంగళగిరి నియోజకవర్గ ఇన్‌చార్జ్ చిల్లపల్లి శ్రీనివాసరావు జనసేన నాయకులతో కలిసి జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంకు సమీపంలో ఉన్న రత్నాలచెరువు ముంపు ప్రాంతంలో నీట మునిగిన ఇళ్లను, చేనేత మగ్గాలను పరిశీలించడం జరిగింది. మంగళగిరి రత్నాలచెరువు ప్రాంతంలో గత వారం రోజులుగా కురుసిన వర్షాలకు ముంపుకి గురైన ప్రాంతాల్లో ఇబ్బందిపడుతున్న ప్రజలకి మంగళగిరి నియోజకవర్గ ఇన్‌చార్జ్ చిల్లపల్లి శ్రీనివాసరావు సహకారంతో ముంపు ప్రాంత ప్రజలకు శుక్రవారం నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చేనేత వికాస విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పర్వతం మధు, మంగళగిరి పట్టణం 21వ వార్డు జనసేన పార్టీ అధ్యక్షులు చింతిరాల బాబురావు, మంగళగిరి పట్టణం 22వ వార్డు జనసేన పార్టీ అధ్యక్షులు నాగులపల్లి కామేష్, 21, 22 వార్డు జనసేన పార్టీ కమిటీ సభ్యులు, రత్నాల చెరువు జనసైనికులు, నందం మోహన్ రావు, మేకల సాయి పాల్గొన్నారు.

ప్రజారోగ్య పరిరక్షణే లక్ష్యం: ముస్తాఫా

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : తూర్పు నియోజకవర్గం పరిధిలోని 15వ వార్డులో సంగడిగుంట రెడ్ల బజారు 3వ లైను సైడ్ కాల్వలు నిమిత్తం.. చెక్కల బజారు నందు సిమెంట్ రోడ్డుకు ఎమ్మెల్యే మహమ్మద్ ముస్తఫా నియోజకవర్గ వైసీపీ మహిళా నాయకురాలు నూరి ఫాతిమా, ఆ వార్డు కార్పొరేటర్ రామనబోయిన అజయ్ యాదవ్‌తో కలిసి శుక్రవారం శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ముస్తఫా, నూరి ఫాతిమా మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య పరిరక్షణే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ప్రజల ఆరోగ్య భద్రత నిమిత్తం ప్రభుత్వం పారిశుద్ధ పనుల పట్ల దృష్టి కేంద్రీకరించి ఎలాంటి రోగాల బారినపడకుండా చూస్తుందన్నారు. అందులో భాగంగా నియోజకవర్గంలో దశలవారీగా వివిధ అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రభుత్వం చేపడుతున్న వివిధ అభివృద్ధి పనులు చూసి ఓర్వలేక ప్రతిపక్ష పార్టీలు అసూయపడుతుందన్నారు. ఇది పేదల పక్షపాత ప్రభుత్వమని, రాబోయే 2024 ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వం తిరిగి అధికారంలోకి రాబోతుందన్నారు. ఈ కార్యక్రమంలో 15వ వార్డు అధ్యక్షులు పాణ్యం మురళీకృష్ణ, మాజీ మిర్చియార్డ్ చైర్మన్ మద్దిరెడ్డి సుధాకర్‌రెడ్డి, వైసీపీ సీనియర్ నాయకులు వాకా శ్రీనివాసరెడ్డి, మస్తాన్ వలి, యంబడి రాంబాబు, అజిత్ తదితరులు ఉన్నారు.

వేగంగా సర్వే చేపట్టాలి : కమిషనర్

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: స్పెషల్ సమ్మరీ రివిజన్ 2024 ఓటర్ల జాబితాకి సంబం ధించి డోర్ టు డోర్ సర్వేను బిఎల్ ఓలు మరింత వేగంగా చేపట్టేలా సూపర్వైజరి అధికారులు పర్యవేక్షణ చేయాలని నగర కమిషనర్ కీర్తి చేకూరి ఆదేశించారు. శుక్రవారం కమిషనర్ చాంబర్‌లో నగరంలో జరుగుతున్న డోర్ టు డోర్ ఓటర్ సర్వే పై సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నగరంలో జరుగుతున్న సర్వేలో వేగం పెరగాలని, బిఎల్ఓలు ప్రతి ఇంటికి వెళ్లి ఓట్ల సర్వే చేయాలన్నారు. సర్వేలో అందే ఫారాలు ఎప్పటికప్పుడు ఆన్ లైన్ చేయాలని అందుకు తగిన విధంగా అవసరమైన సిబ్బందిని సిద్ధంగా ఉంచాలన్నారు. బిఎల్ఓలకు యాప్, లేదా ఫారాల దరఖాస్తుపై ఎటువంటి అనుమానాలు, సందేహాలు వచ్చినా సంప్రదించడానికి ఎన్నికల విభాగంలో సిబ్బందిని కేటాయించుకోవాలని ఆదేశించారు. సర్వేలో వెనుకబడిన బిఎల్ఓలతో మాట్లాడి ఏమైనా సమస్యలు ఉంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని, విధుల్లో నిర్లక్ష్యంగా ఉండే వారి పై చర్యలుకు సిఫార్స్ చేయాలని సూపర్వైజరి అధికారులను ఆదేశించారు. సమావేశంలో అదనపు కమిషనర్ పెద్ది రోజా, డిప్యూటీ కమిషనర్లు బి.శ్రీనివాసరావు, సిహెచ్.శ్రీనివాస్, టి.వెంకట కృష్ణయ్య, డి.రవీంద్ర, డిప్యూటీ సిటి ప్లానర్ కోటయ్య పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : గుంటూరు మెడికల్ కళాశాలలో 1996 బ్యాచ్ మెడికల్ కళాశాల పూర్వ విద్యార్థుల సమ్మేళనం శుక్రవారం అపూర్వంగా జరిగింది. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఉమా జ్యోతి గోల్డెన్ జూబ్లీ సందర్భంగా ల్యాబ్‌ను పునరుద్ధరించారు. జీజీహెచ్ డాక్టర్ కిరణ్ కుమార్ మైక్రోస్కోపి పరికరాల ల్యాబ్‌ను ప్రారంభించారు. డాక్టర్ ఉమా జ్యోతి మాట్లా డుతూ కళాశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థులు కొత్త మైక్రో స్కోపులు, ప్రాజెక్టర్లు వైద్య పరికరాలను అందచేశారని, మిగత బ్యాచ్‌లు కూడా సహాయం చేసేందుకు ముందుకు వస్తున్నారని ఆమె చెప్పారు. సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ తల్లితండ్రులు ప్రాణం పోసి తీర్చిదిద్దితే మెడికల్ కళాశాల జీవిత పాఠాలను నేర్పిందన్నారు. ఇక్కడ అద్భుతమైన వైద్యం నేర్చుకున్నామని, ఈ కళాశాలపై ఎంతో మమకారం ఉంటుందనంలో ఏలాంటి సందేహం లేదన్నారు. పూర్వ విద్యార్థులు విలువైన పరికరాలను అందచేయడం సంతోషకరమని, మధుర క్షణాలను మరోసారి గుర్తుకు తెచ్చుకోవడం సంతోషంగా ఉందన్నారు.

కరస్పాండెంట్‌పై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర-గుంటూరు : డాన్‌బాస్కో ఐటీఐ కళాశాల కరస్పాండెంట్ గువ్వల బాలరాజుపై కఠిన చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బందెల నాసర్ జీ డిమాండ్ చేశారు. గుంటూరు మల్లయ్యలింగంభవన్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కళాశాలలో విద్యార్థులను మానసికంగా ఇబ్బందిపెడుతున్నారని, విద్యార్థులను కులం పేరుతో దూషిస్తున్నారని మండిపడ్డారు. కళాశాలలో చదువుతున్న ఆడపిల్లలను అక్కడి సిబ్బంది అసభ్యంగా మాట్లాడుతున్నారని కరస్పాండెంట్ బాలరాజుకి ఫిర్యాదు చేసిన కనీసం స్పందించలేదని వాపోయారు. ఇతర మతస్తుల విద్యార్థులతో బలవంతంగా ప్రార్థన చేయిస్తూ మతమార్పిడులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. అనాథ పిల్లలను చదివిస్తానని చేరతీసి వారితో అసభ్యంగా ప్రవర్తిస్తూ, బాత్‌రూమ్స్ కడిగిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే ప్రభుత్వ అధికారులు ఆయనపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఏఐఎస్ఎఫ్ నగర కార్యదర్శి యశ్వంత్, దుర్గా సాయి, అమరనాథ్ పాల్గొన్నారు.

ఘనంగా కాసు బ్రహ్మానందరెడ్డి జయంతి

విశాలాంధ్ర-గుంటూరు : కాంగ్రెస్ కార్యాలయంలో డీసీసీ అధ్యక్షులు లింగంశెట్టి ఈశ్వర రావు, నగర అధ్యక్షులు షేక్ ఉస్మాన్ ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి కాసు బ్రహ్మానందరెడ్డి జయంతి కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ 1955లో బ్రహ్మానందరెడ్డి గుంటూరు జిల్లా ఫిరంగిపురం నుంచి శాసనసభ్యులుగా ఎన్నికయ్యారని, అనంతరం హోంమంత్రిగా, మంత్రిగా, ఏపీకి ముఖ్యమంత్రిగా ఏడున్నర సంవత్సరాలు సేవలు అందించారని గుర్తుచేశారు. నేడు రైతులు పంటలు పండిస్తున్నారంటే దానికి కారణంగా కాసు బ్రహ్మానందరెడ్డి అన్నారు. సాగు నీటిని డ్యాముల ద్వారా అందించిన ఘనత ఆయనకే దక్కుతుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వణుకూరి శ్రీనివాసరెడ్డి, జక్కా శ్రీనివాస్, చుక్క చంద్రపాల్, దేవవరపు శ్రీనివాస్, వాల్మీకి శ్రీనివాస్, ఎండీ ఉస్మాన్ పాషా, రామకృష్ణ, బిల్లా సునీల్, వసంత కుమార్, శ్రీనివాస్, అంబటి రత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు భద్రతా అవగాహన

విశాలాంధ్ర-తెనాలి : డీఎస్పీ ఆదేశాల మేరకు తెనాలి ట్రాఫిక్ పోలీసు వారు రోడ్డు భద్రతా అవగాహన శుక్రవారం జరిగింది. కార్యక్రమంలో వీఎస్ఆర్ అండ్ ఎన్వీఆర్ కాలేజ్ వద్ద ఆటోపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఆటోలలో టేపరికార్డులు ఉపయోగించి వాహనాలు నడపడం వల్ల ప్రయాణికులకు, వెనక వచ్చే వాహనదారులకు అసౌకర్యం కలుగుతుందని, రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, పరిమితి మించి జనాన్ని ఎక్కించుకోకూడదని, సరైన పత్రాలు కలిగి ఉండాలని పేర్కొన్నారు. ఆటో నడిపేటప్పుడు వారికి కుడి పక్కన జనాన్ని, వెనుక డోర్ ఓపెన్ చేసి జనాన్ని తీసుకువెళ్ళడం ప్రమాదమని అన్నారు. వాహనాలను రోడ్డుకి మార్జిన్‌లో మాత్రమే ఆపాలని, కేటాయించిన ఆటో పాయింట్ల వద్ద మాత్రమే ఆటోలు నిలపాలని అన్నారు. ఆటో ఓనర్స్ లైసెన్స్ లేని డ్రైవర్లకి, మైనర్లకి ఆటో ఇచ్చి రోడ్డు ప్రమాదాలకి కారణం కాకూడదన్నారు. ఆటోకి వెనక ముందు నెంబర్‌ప్లేట్ ఉండాలి. లేకుంటే వాహనాలను సీజ్ చేసి చర్యలు తీసుకుంటామన్నారు. ఈ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం ప్రతిరోజు ఉంటుందని తెలిపారు.

కత్తి పద్మారావు జయంతి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అందించిన కుల నిర్మూలన పోరాట రథాన్ని ముందుకు తీసుకెళ్తున్న మహోన్నతుడు దళిత ఉద్యమనేత, సాహిత్య వైతాళికుడు కత్తి పద్మారావు అని అవగాహన సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి అన్నారు. ప్రత్యామ్నాయ సాహిత్య, సాంస్కృతిక విజ్ఞాన సర్వస్వంలా డాక్టర్ కత్తి పద్మారావు ప్రతినిత్యం ప్రజ్వలిస్తుంటారని పేర్కొన్నారు. స్థానిక అవగాహన సంస్థ కార్యాలయంలో కత్తి పద్మారావు 70వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శివరామిరెడ్డి మాట్లాడుతూ పీడీత ప్రజలుపై జరుగుతున్న మారణ కాండను..అందుకు కారణమైన కుల వ్యవస్థ కుటిల నీతిని అంతం చేయటానికి అవసరమైన బృహత్తర చైతన్యాన్ని తెలుగు నేల మీద రగిలించిన ఉద్యమ భాస్కరుడు కత్తి పద్మారావు అని తెలిపారు. విద్యావేత్త సింగరయ్య మాట్లాడుతూ తన పదమూడు కవితా సంకలనాలతో సమకాలీన సామాజిక, ఆర్థిక, రాజకీయ పరిస్థితులను ప్రతిభావంతంగా అక్షరబద్ధంగా చేసిన ఈనాటి తరానికి విలువైన జ్ఞానాన్ని నేర్పుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కె. జయకుమార్, ఆర్.వెంకటరత్నం, మురళీకృష్ణ తదితరులు ఉన్నారు.

మిషన్ ఇంద్ర ధనుష్‌పై అవగాహన

విశాలాంధ్ర-మంగళగిరి : ప్రభుత్వం ఆగస్టు నుంచి ప్రారంభించే జాతీయ వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం మిషన్ ఇంద్ర ధనుష్ కార్యక్రమంపై శుక్రవారం మంగళగిరి గణపతి నగర్‌లోని ఇందిరానగర్ యూపీహెచ్‌సీలో టాస్క్ ఫోర్స్ కమిటీ సభ్యులకు అవగాహన కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పి.అనూష అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా తహశీల్దార్ జీవీ రామప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా రామప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తట్టు, దద్దుర్లు నూటికి నూరు శాతం రూపుమాపా లని ఉద్దేశంతో 100 శాతం వాక్సినేషన్ చేయాలని లక్ష్యంతో ఇంద్ర ధనుష్ కార్యక్రమాన్ని ప్రారంభిస్తుందన్నారు. వాక్సి నేషన్ వేయించుకొని 0-2, 0-5 వయసు లోపు పిల్లలు, గర్భిణీ మహిళలు సమీపంలోని సచివాలయాల్లో గాని, హెల్త్ సెంటర్‌లో కానీ సంప్రదించి వాక్సిన్ వేయించుకోవాలని సూచించారు. హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అనూష మాట్లాడుతూ మూడు విడతలుగా వాక్సినేషన్ వేస్తారని, తొలివిడత ఆగస్టు 7 నుంచి 12 వరకు, రెండో విడత సెప్టెంబర్ 11 నుంచి 16 వరకు, మూడో విడత అక్టోబర్ 9 నుంచి 14 వరకు వేస్తారన్నారు. ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీఓ సులోచన, మంగళగిరి కుప్పురావు కాలనీ, పెదవడ్లపూడి యూపీహెచ్‌సీ వైద్యాధికారులు ఆర్.సత్యవతి, డాక్టర్ రమేష్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రత్నకుమారి, హెల్త్ సెంటర్ సూపర్‌వైజర్ జయలక్ష్మి, పట్టెం లాజర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ కార్మికుల నిరసన

విశాలాంధ్ర-తెనాలి : ఆంధ్రప్రదేశ్ విద్యుత్ ట్రేడ్ యూనియన్స్ స్ట్రగుల్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం రెండవ రోజు రాష్ట్ర సమితి పిలుపు మేరకు మధ్యాహ్నం భోజన సమయంలో ఉద్యోగులు నిరసన నిర్వహించారు. న్యాయమైన కోర్కెలు వెంటనే నెరవేర్చాలని కార్మికులు నినాదాలు చేశారు. కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయుట, సమాన పనికి సమాన వేతనం, 1999 నుండి 2004 రిక్రూట్ అయిన ఉద్యోగులకు ఇ.పిఎఫ్. నుండి జి.ఎ.పి.ఎఫ్‌ను ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా అమలు చేయాలి. పెండింగ్‌లో ఉన్న డిఎలు బకాయిలతో సహా వెంటనే చెల్లించాలి. ఏక సభ్య కమీషన్ రద్దు చేసి పిఆర్‌సి-2022ని వెంటనే అమలు చేయాలి. ఉద్యోగులకు, వారిపై ఆధారపడిన వారికి అపరిమితమైన వైద్య సౌకర్యం కల్పించాలి. అపాయింట్‌మెంట్ బై ట్రాన్స్ఫర్ కేడర్‌లలో అమలు చేయాలి. ఉద్యోగులను, సామాగ్రిని సమకూర్చిన తరువాతనే యస్.ఓ.పి. నామ్స్‌ను అమలు చేయాలి. కొత్తగా ఏర్పడిన జిల్లాల్లో వెంటనే కొత్త పోస్టులు మంజూరు చేయాలి. ఆంధ్రప్రదేశ్ డిస్కంలలో ఉద్యోగులకు కొత్త సేవా నిబంధనలను రూపొందించడం వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు బ్రహ్మం మాట్లాడుతూ దశలవారీగా కార్మికులు అందరూ ఆగష్టు 10వ తేదీ వరకు నిరవదిక సమ్మెలలో పాల్గొనాలని చెప్పారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విజ్ఞాన్స్‌లో లావు రత్తయ్య జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-గుంటూరు : విజ్ఞాన్స్ యూని వర్సిటీలో విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య జన్మదిన వేడుకలను శుక్రవారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా ర్థులు మాత్రమే తారతమ్య భేదాలు లేకుండా శుభాకాంక్షలు తెలియజేస్తారని అన్నారు. విద్యార్థులందరూ జీవితంలో ఉన్నత స్థానాలను అధిరోహిస్తే తాను ఇంకా ఎక్కువ సంతోషిస్తానని అన్నారు. విద్యార్థులతో తనకున్న అనుబంధం మాటల్లో వర్ణించలేనిదని, అందుకో సమే ప్రతి సంవత్సరం తన జన్మదిన వేడుక లను ఇలా విద్యార్థుల మధ్య జరుపుకోవడానికి ఇష్ట పడతానని చెప్పారు. అనంతరం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. 356 మంది విద్యార్థులు రక్త దానం చేశారు. బ్రాహ్మణ కోడూరులోని చిన్న పిల్లల అనాథ ఆశ్రమానికి, తెనాలిలోని స్మైల్ అనాథ ఆశ్రమానికి, గాంధీ ఆశ్రమానికి నిత్యావసర సరుకులను అందజేశారు. సంగం జాగర్లమూడి, వేజెండ్ల పాఠశాలల పిల్లలకి స్పోర్ట్స్, క్విజ్, డ్రాయింగ్ పోటీలను నిర్వహించి బహుమతులను అందజేశారు. వీటితో పాటు పలు సేవా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో విజ్ఞాన్ విద్యా సంస్థల వైస్ చైర్మన్ లావు శ్రీకృష్ణదేవరాయలు, వైస్ చైర్‌పర్సన్ బోయపాటి రుద్రమదేవి, వర్సిటీ వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ పి.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్ తదితరులు పాల్గొన్నారు.

విజ్ఞాన్ నిరులాలో:

గుంటూరు, పలకలూరు రోడ్‌లోని విజ్ఞాన్ నిరులా ప్రాంగణంలో విజ్ఞాన్ సంస్థల అధినేత డాక్టర్ లావు రత్తయ్య జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. విజ్ఞాన్ హైస్కూల్ బాలబాలికల నృత్య విన్యాసాలతో మొదలైన ఈ వేడుకలో విజ్ఞాన్ విద్యా సంస్థల శ్రేయోభిలాషి కూర్మనాథం ప్రసంగించారు. అనంతరం విజ్ఞాన్ విద్యార్థులంతా రత్తయ్య ఆశయాలు నెరవేరుస్తామని ప్రతిజ్ఞ చేసారు. వేద పండితుల ఆశీర్వచనాల మధ్య రత్తయ్య కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో విజ్ఞాన్ విద్యా సంస్థల ఉపాధ్యక్షురాలు లావు రుద్రమదేవి, విజ్ఞాన్ నిరుల ప్రిన్సిపాల్ పి.రాధిక, విజ్ఞాన్ డిగ్రీ, పీజీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.అనురాధ, విజ్ఞాన్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వైవీ రావు, విజ్ఞాన్ హైస్కూల్ ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

In the Hon'ble Dist. Consumer Disputes Redressal Commission Guntur.
C.C. No. 96/2023

Between:
Battula Veeranjaneyulu ...**Complainant**
and
1)Marreddy Sambrajyam (Deceased) and 9) Marreddy Venkata Ramana,W/o. Late China Venkata Reddy, R/o.Door No.19-7-247, Indira Colony Road, Sangadigunta,Guntur-522003. 10)Durgampudi Venkata Lakshmi, W/o.Ashok Reddy, R/o.Door No.19-7-181, Sangadigunta, Guntur-522003.11) Marreddy Gowthami, D/o. Late China Venkata Reddy, R/o.Door No.19-7-247,Indira Colony Road, Sangadigunta, Guntur - 522003. & Others.
...Opposite Parties

పైనెంబరు దావా నందు మీకు శ్రీ కోర్టుద్వారా అనేక పర్యాయములు నోటీసులు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు ఈ పేపరు ప్రకటన ద్వారా నోటీసు పంపవలసినదిగా గుంటూరుజిల్లా కంజూమర్ ఫోరం కోర్టువారు అర్డరువేస్తూ **ది.11-08-2023**వ తేదీకి వాయిదావేసి యున్నారు. సదరు వాయిదా రోజు **ఉ॥గం॥10-30ని॥**లకు మీరు స్వయంగా గాని, మీ తరపు న్యాయవాది ద్వారా గాని శ్రీ కోర్టు వారి యెదుట హాజరై మీఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల సదరుదావాను మీపరోక్షమున విచారించి తీర్మానించబడును. **(శ్రీ గుంటూరుజిల్లా కంజూమర్ కోర్టువారి ఉత్తర్వులతో)**
వాయిదా తేది.**11-08-2023**

B. Meena Kumar
అడ్వకేట్, సంగడి గుంట, డోర్.నెం.19-3-40, గుంటూరు-3. సెల్: 9848214558

In the Hon'ble Dist. Consumer Disputes Redressal Commission Guntur.
C.C. No. 95/2023

Between:
Gummadidala Venkayamma ...**Complainant**
and
1)Marreddy Sambrajyam (Deceased) and 9) Marreddy Venkata Ramana,W/o. Late China Venkata Reddy, R/o.Door No.19-7-247, Indira Colony Road, Sangadigunta, Guntur-522003. 10)Durgampudi Venkata Lakshmi, W/o.Ashok Reddy, R/o.Door No.19-7-181, Sangadigunta, Guntur-522003.11) Marreddy Gowthami, D/o. Late China Venkata Reddy, R/o.Door No.19-7-247,Indira Colony Road, Sangadigunta, Guntur - 522003 & Others
...Opposite Parties

పైనెంబరు దావా నందు మీకు శ్రీ కోర్టుద్వారా అనేక పర్యాయములు నోటీసులు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు ఈ పేపరు ప్రకటన ద్వారా నోటీసు పంపవలసినదిగా గుంటూరుజిల్లా కంజూమర్ ఫోరం కోర్టువారు అర్డరువేస్తూ **ది.11-08-2023**వ తేదీకి వాయిదావేసి యున్నారు. సదరు వాయిదా రోజు **ఉ॥గం॥10-30ని॥**లకు మీరు స్వయంగా గాని, మీతరపు న్యాయవాది ద్వారాగాని శ్రీ కోర్టు వారి యెదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల సదరుదావాను మీపరోక్షమున విచారించి తీర్మానించబడును. **(శ్రీ గుంటూరుజిల్లా కంజూమర్ కోర్టువారి ఉత్తర్వులతో)**
వాయిదా తేది.**11-08-2023**

B. Meena Kumar
అడ్వకేట్, సంగడి గుంట, డోర్.నెం.19-3-40, గుంటూరు-3. సెల్: 9848214558

విశాలాంధ్ర
పల్నాడు జిల్లా

అర్హులందరికీ పథకాలు అందిస్తాం..

విశాలాంధ్ర-నూజెండ్ల : సాంకేతిక సమస్యలను పరిష్కరించి అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేయడమే జగనన్న సురక్ష లక్ష్యమని ఎంపీపీ మేడం జయరామిరెడ్డి అన్నారు. మండలంలోని ముక్కెళ్లపాడు సచివాలయం ఆవరణలో శుక్రవారం జగనన్న సురక్ష కార్యక్రమం సర్పంచ్ సింగంశెట్టి బాల ప్రసాద్ అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన ఎంపీపీ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేస్తుందని, ప్రభుత్వ సేవలను పేదల ఇళ్ల వద్దకు చేర్చిన ఘనత వైసీపీ ప్రభుత్వానికే దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు 11 రకాల ధ్రువీకరణ పత్రాలు ఉచితంగా అందజేస్తున్నామని, అర్హత కలిగిన ఏ ఒక్కరూ పథకాలకు దూరం కారాదన్నదే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ధ్యేయమన్నారు. అనంతరం సర్పంచ్ సింగంశెట్టి బాల ప్రసాద్, జడ్పీటీసీ జెడ్డా సుబ్బులు రామయ్య, ఎంపీటీసీ చంద్ర రామకృష్ణ, సొసైటీ చైర్మన్ పిచ్చిరెడ్డిలతో కలిసి లబ్ధిదారులకు ధ్రువీ కరణ పత్రాలను అందజేశారు. సర్పంచ్‌లు కంచర్లబాబు, ముత్తినేని సుజాత, సుబ్బారావు, గోగులపాటి పున్నారావు, మార్కెట్ చైర్మన్ బత్తుల చిన్నబ్బాయి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గంధం బాలిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఏపీ జెన్‌కో ఉద్యోగుల నిరసన

విశాలాంధ్ర-విజయపురిసౌత్ : సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నాగార్జున సాగర్ కుడి జల విద్యుత్ కేంద్రం వద్ద ఏపీ జెన్‌కో ఉద్యోగులు శుక్రవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఉద్యోగులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ ఉద్యోగుల పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఉద్యోగుల ఈపీఎఫ్‌ను జీపీఎఫ్‌గా మార్చాలని, పే రివిజన్‌ను వెంటనే అమలు చేయాలన్నారు. కాంట్రాక్ట్ కార్మికులను, గ్రేడ్-2 జేఎల్ఎమ్‌లను రెగ్యులరైజ్ చేయాలని, మృతిచెందిన గ్రేడ్-2 జేఎల్ఎమ్‌ల ఉద్యోగుల స్థానంలో వారి కుటుంబ సభ్యులను నియమించాలని డిమాండ్ చేశారు. ఆన్ లిమిటెడ్ మెడికల్ పాలసీని వెంటనే అమలు చేయాలని నినాదాలు చేశారు. కార్యక్రమంలో ఏడీఈలు అక్బర్, మోహన్ బాబు, రమణ, రాజా రెడ్డి, ఏఈలు వెంకటేశ్వర్లు, రేవతి, అనిత, ఉద్యోగులు బి.సూరజ్ చంద్, వెంకటేష్, రామకృష్ణ, తిరుపతిరావు, విజిత్ కుమార్, మంగ సిబ్బంది పాల్గొన్నారు.

టీడీపీ కార్యకర్తలపై కేసు నమోదు

విశాలాంధ్ర-వినుకొండ: గురువారం జరిగిన వైసీపీ - టీడీపీ కార్యకర్తల రాళ్లదాడి ఘటనలో వినుకొండ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు గన్ మెన్ షేక్ నబీ సాహెబ్ ఫిర్యాదు మేరకు టీడీపీ నాయుకులు జగ్గారావు, పి.వి సురేష్, గడిపూడి విశ్వనాధం , పఠాన్ అయిబ్ ఖాన్, తూమాటి కాశీ, నర్రా కిషోర్ , వీరగంధం ప్రశాంత్ , మీసాల మురళీ కృష్ణ, 200 మంది కార్యకర్తలు పై పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేసినట్లు వినుకొండ పోలీసులు తెలిపారు.

రెంటచింతల ఎస్సైగా శ్యాముల్

విశాలాంధ్ర-రెంటచింతల: నూతన ఎస్సైగా శ్యాముల్ రాజీవ్ కుమార్‌ని నియమిస్తూ జిల్లా ఎస్పీ వై రవి శంకర్ రెడ్డి శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటి వరకు పనిచేసిన సమీర్ భాషాను డీఎస్బికి బదలీ చేస్తూ ఆ ఉత్తర్వులలో వెల్లడించారు.

సమస్యలు క్షేత్రస్థాయిలో పరిశీలనే లక్ష్యం

విశాలాంధ్ర-రెంటచింతల: ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో అందించేందుకు సీఎం జగన్మోహన్ రెడ్డి జగనన్న సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని ఎంపీపీ దాసరి చౌడేశ్వరి తెలిపారు పేర్కొన్నారు. శుక్రవారం రెంటాల సచివాలయం నందు జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది. 117 వివిధ సర్టిఫికెట్లను పంపిణీ చేసినట్లు పంచాయతీ కార్యదర్శి శౌరి కుమారి తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కట్టెకోట పుల్లారావు,సర్పంచ్ కటికల భాగ్యమ్మ,మాజీ జడ్పీటీసీ నవులూరి భాస్కర్ రెడ్డి, చింతమల్ల కిరణ్ కుమార్, ఈఓపీఆర్డీ సిహెచ్ రామచంద్ర రావు, ఆర్డెబుల్స్ ఏఈ కొత్త నరేంద్ర రెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ పమ్మి సీతారామి రెడ్డి, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వర్షపు నీరు తొలగింపు

విశాలాంధ్ర-తాడేపల్లి: గత వారం రోజుల నుండి కురుస్తున్న వర్షాలకు తాడేపల్లి పట్టణం నులకపేటలోని ఎర్రక్వారీ, ఎంఎల్ రావు కాలనీల్లోకి వర్షపు నీరు ఇళ్లలోకి చేరడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. స్థానిక నాయకులు ద్వారా విషయం తెలుసుకొన్న టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వర్షపు నీరు తొలగింపునకు శుక్రవారం చర్యలు చేపట్టారు. డీజిల్ మోటార్లు ఏర్పాటు చేయించి నీళ్లను బయటకు పంపించారు. పలు మార్లు అధికారులు నీటిని బయటకు పంపించాలని కోరినప్పటికీ వారు స్పందించలేదని, సమస్యను స్థానిక టీడీపీ నాయకుల దృష్టికి తీసుకువెళ్ళిన వెంటనే వారు నారా లోకేష్ కు తెలిపి ఆయన సహకారంతో నీటిని బయటకు పంపించినందుకు బాధితులు లోకేష్ కు ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో 12వ వార్డు అధ్యక్షుడు షేక్ మస్తానయ్య, మంగళగిరి నియోజకవర్గ టి.ఎన్.టి.యూ.సి కార్యదర్శి మోహన్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఆర్ఐలో అరుదైన స్టంట్ అమరిక

విశాలాంధ్ర-మంగళగిరి: నగర పరిధిలోని చిన్నకాకాని ఎన్ఆర్ఐ హాస్పిటల్‌లో కోస్టల్ ఆంధ్రాలోనే మొట్టమొదటి సారిగా అరుదైన స్టంట్ అమర్చు విధానాన్ని ఆర్బిటాల్ యథిరెక్టమీ, ఆప్టికల్ కోహిరెన్స్ టుమాగ్రఫీ (ఓసిటీ) ప్రక్రియ ద్వారా ఇద్దరు రోగులకు విజయవంతంగా జరిపించారు. ఈ ప్రక్రియ ద్వారా ప్రధానంగా గుండె రక్తనాళాల్లో చేరి గడ్డ కట్టిన కాల్షియంను శుభ్రపరిచి, స్టంట్ అమర్చడానికి రక్తనాళాలను వెడల్పు చేసి, గుండె రక్తనళాల్లో స్టంట్ అమర్చడం సులభతరం అవుతుందని , ఫలితాలు కూడా మెరుగ్గా ఉంటాయని వైద్యులు తెలిపారు. ముంబై నగరంలో జరుగుతున్న ఆల్ ఇండియన్-ఏషియన్ కాన్ఫరెన్స్(టీసీటీ ఇండియా)లో ఈ ప్రక్రియను విజయవంతంగా ప్రత్యక్ష ప్రసారం ద్వారా చూపారు. చికాగో నగరం నందు పనిచేస్తున్న ప్రముఖ హృద్రోగ వైద్యనిపుణులు డాక్టర్ ఆవుల సురేంద్ర పర్యవేక్షణలో ఈ ప్రక్రియ జరిగింది. విజయవంతంగా ప్రక్రియ పూర్తి చేసిన వైద్యులను ఎన్నారై అడ్మినిస్ట్రేటర్ మండవ విష్ణువర్ధన్ రావు అభినందించారు. కార్యక్రమంలో ఎన్నారై కార్డియాలజీ విభాగాధిపతి డాక్టర్ జాన్ సతీష్, డాక్టర్ ధర్మతేజ, డాక్టర్ కృష్ణ ప్రసాద్, డాక్టర్ రాధ పాల్గొన్నారు.

ఈవీఎంల గోడౌన్ పరిశీలన

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: మాసవారి తనిఖీలలో భాగంగా గుంటూరు ఆర్డీఓ కార్యాలయం ఆవరణలో భద్రపరచిన ఈవియం గోడౌన్ సీళ్లను, సీసీటీవి, భద్రత ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి, అడిషనల్ సిఇఓ వేంకటేశ్వర రావుతో కలసి పరిశీలించారు. అక్కడి నుండి చరవాణి లోని యాప్ ద్వారా వివరాలను అప్ లోడ్ చేయటం జరిగింది. ఈ పరిశీలనలో జిల్లా రెవెన్యూ అధికారి చంద్ర శేఖర రావు, జిల్లా అగ్నిమాపక అధికారి శ్రీనివాస రెడ్డి, గుంటూరు పశ్చిమ తహశీల్దార్ సాంబశివ రావు, కలక్టరేట్ హెచ్ సెక్షన్ పర్యవేక్షకులు సిద్దార్ధ, గుంటూరు ఆర్డిఓ కార్యాలయ పరిపాలనాధికారి ఇస్మాయిల్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే 'సురక్ష': అంబటి

విశాలాంధ్ర-సత్తెనపల్లి : సామాన్యుడి సమస్య పరిష్కారానికి అండగా నిలిచిన 'జగనన్న సురక్ష' కార్యక్రమం అద్భుతమైన ఫలితాలు సాధించిందని రాష్ట్ర జల వనరుల శాఖా మంత్రి అంబటి రాంబాబు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని దూళిపాళ్ల గ్రామంలో జగనన్న సురక్ష ముగింపు కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా సురక్ష కార్యక్రమానికి మంచి స్పందన లభించిందన్నారు. రాజకీయ చరిత్రలో ఏ పార్టీ, ఏ ప్రభుత్వం చేయని రీతిలో యంత్రాంగమే నేరుగా లబ్ధిదారుల వద్దకు వెళ్లి వారికి అవసరమైన గుర్తింపు పత్రాలకు సమాచారం సేకరించి, వారి సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి ప్రత్యేక క్యాంపు నిర్వహించి అదే రోజున ఉచితంగా పత్రాలను అందించడం చరిత్రలో నిలిచిపోతుందన్నారు. ఈ గ్రామంలో 1861 గృహాలు ఉండగా, సచివాలయ యంత్రంగం 1366 గృహాలు సర్వేచేసిందన్నారు. ఈ సర్వేలో ప్రజల నుంచి 392 అర్జీలు, అభ్యర్థనలు రాగా 366 అర్జీలకు అవసరమైన ధ్రువీకరణ పత్రాలు, సమస్యల పరిష్కారం చేశామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ కుంభాలక్ష్మి, ఎంపీటీసీ వీరమ్మ, మండల కన్వీనర్ రాయపాటి పురుషోత్తమరావు, రాష్ట్ర రైతు సలహా మండలి సభ్యులు కళ్ళం విజయభాస్కర్ రెడ్డి, పక్కాల సూరిబాబు, ధూళిపాళ్ల సొసైటీ చైర్మన్ నలబోతు శివన్నారాయణ, రాయపాటి కామేశ్వరరావు, మర్రి సుబ్బారెడ్డి, చిలక జైపాల్, ఎంపీడీవో సత్యనారాయణ, తహశీల్దార్ సురేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

మహాధర్నా గోడపత్రికల ఆవిష్కరణ

విశాలాంధ్ర-వినుకొండ: స్థానిక ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో విజయవాడలో ఆగస్టు ఏడో తేదీన జరిగే మహాధర్నా గోడపత్రికలను శుక్రవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉలవలపూడి రాము మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధి విధానాల వల్ల మన రాష్ట్రం రైతు ఆత్మహత్యలలో దేశంలో మూడో స్థానంలో ఉందని, ప్రతి రైతు రూ.2,45,000 ఆర్థిక రుణభారంతో ఉన్నారని, ఒకపక్క ఎరువులు, విత్తనాలు, పురుగు మందులు ధరలు అమాంతం పెరిగిపోవడం, ప్రకృతి విపత్తుల వల్ల రైతులు సాగు చేస్తున్న పంటలు ఆశించిన మేరకు దిగుబడి రాక పోవడం వల్ల రైతుల అనేక ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ప్రతి రైతుకు ఎకరాకు సాగు సాయం కింద పదివేల రూపాయలు ప్రభుత్వం ఉచితంగా ఇవ్వాలని అన్నారు. ఎటువంటి షరతులు లేకుండా కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని, ఎకరాకు పదివేల రూపా యలు సాగు సాయం ఇవ్వాలని అన్నారు. రెండు ఎకరాల్లో రైతులకు 20 వేల రూపాయలు సాగుకు సాయం ఇవ్వాలని అదేవిధంగా సూక్ష్మ నీటి సేద్యపు పరికరాలను లింకు పైపులను ప్రభుత్వ సబ్సిడీపై ఇవ్వాలని, 50 సంవత్సరాల పైబడిన ప్రతి రైతుకు పదివేల రూపాయలు పెన్షన్ ఇవ్వాలని, ఆర్బికే కేంద్రాల ద్వారా నాణ్యమైన విత్తనాలు ఎరువులు పురుగుమందులు సబ్సిడీపై రైతులకు అందించాలని. రైతుల పండించిన ప్రతి పంటపై 50% బోనస్ను ప్రభుత్వం రైతులకు ఇవ్వాలని రైతుల అన్ని పంటలపై తీసుకున్న రెండు లక్షల వరకు రుణాలను ప్రభుత్వం ఎత్తివేయాలని అనేక డిమాండ్లతో ఆగస్టు ఏడో తేదీన ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం తలపెట్టిన మహా ధర్నాను పల్నాడు జిల్లా రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని రాము రైతులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నియోజకవర్గ నాయకులు కాకర్ల కొండలు, పెద్దారావు, శ్రీను, వీరారెడ్డి, వెంకటేశ్వర్లు, రామారావు, పుల్లయ్య, మోహన్ రావు, తదితర రైతులు పాల్గొన్నారు.

స్వామి వార్లను దర్శించుకున్న జమ్మూకాశ్మీర్ హైకోర్టు జడ్జి

విశాలాంధ్ర-అమరావతి : జమ్మూకాశ్మీర్ హైకోర్టు సిట్టింగ్ జడ్జి జస్టిస్ తషి రబ్ స్తాన్ దంపతులు శుక్రవారం శ్రీబాలచాముడికా సమేత శ్రీఅమర లింగేశ్వర స్వామి వార్లను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా దేవస్థానం వారు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. శ్రీ అమరేశ్వర స్వామి వారికి అభిషేకము, అమ్మవారికి కుంకుమ పూజలు నిర్వహించిన అనంతరం వేద పండి తులచే వేద ఆశీర్వచనం, స్వామి వారి శేషవస్త్రం, స్వామి వారి ప్రసాదం వారికి అందజేశారు. కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి గోపి పాల్గొన్నారు.

సోని వర్క్‌షాప్ పోస్టర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-పిడుగురాళ్ల : పల్నాడు జిల్లాలోని చిలకలూరిపేటలో పల్నాడు జిల్లా ఫోటోగ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి సహకారంతో ఆదర్శ చిలకలూరిపేట నియోజకవర్గ ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ వారు ఆగస్టు 1న ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించబోయే సోనీ వర్క్ షాప్ పోస్టర్‌ను పిడుగురాళ్ల పట్టణంలో ఆరీఫ్ ఎస్ఎస్‌సీ డిజిటల్స్‌లో పల్నాడు జిల్లా అధ్యక్షులు రామిశెట్టి చంద్రశేఖర్ ఆవిష్కరించారు. అనంతరం చిలకలూరిపేట అసోసియేషన్ కార్యదర్శి మాచర్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ పిడుగురాళ్ల పట్టణ ఫోటోగ్రాఫర్స్ సహకారం మరువలేనిదని, తోటి ఫోటోగ్రాఫర్స్ అభివృద్ధి కోసం ఎల్లప్పుడూ పాటుపడుతున్న పిడుగురాళ్ల అసోసియేషన్ వారి అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. పల్నాడు జిల్లా ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ ఫౌండర్ మణికంఠ రాము, పిడుగురాళ్ల ఫోటోగ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు రామినేని భరత్ కుమార్, జిల్లా అసోసియేషన్ సోషల్ మీడియా ఆర్గనైజర్స్ జ్యోతి ఆనంద కుమార్, సెక్రెటరీ వేల్పూరి సైదాచారి, కోశాధికారి జోకా బ్రహ్మం, చిలకలూరిపేట ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు జంగా అభిరామ్ పోస్టర్‌ను ఆవిష్కరించారు.

సమస్యల పరిష్కారం కోసమే సురక్ష

విశాలాంధ్ర-అమరావతి: సామాన్యుల సమస్యల పరి ష్కారం కోసమే జగనన్న సురక్ష కార్యక్రమం చేపట్టినట్టు ఎమ్మెల్యే నంబూరు శంకర రావు అన్నారు. అమరావతి మండలంలోని మల్లాది గ్రామం లొజగనన్న సురక్ష కార్యక్రమంలో ఎమ్మెల్యే శంకరరావు శుక్రవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సామాన్యుల సమస్యల పరిష్కారానికి అండగా నిలిచిన జగనన్న సురక్ష కార్యక్రమం అద్భుతమైన ఫలితాలు సాధించిందన్నారు. అమరావతి మండలంలో జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా 5017 సమస్యలు గుర్తించి పరిష్కరించారు. కార్యాక్రమంలో స్థానిక యంపిడిఓ పి మాదురి, వైసీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

కేతవరంలో జోరుగా గుప్తనిధుల తవ్వకాలు

విశాలాంధ్ర-బెల్లంకొండ: బెల్లంకొండ మండలం వందల సంవత్సరాల క్రితం రాజులు పరిపాలించిన ప్రాంతం కావడంతో రాజులు సంపాదించిన బంగారం, వజ్ర వైడూర్యాలు భూమి లోపల దాసి ఉంచారని కోట్ల రూపాయల సంపద ఈ ప్రాంతంలో ఉంటుందని కొందరి నమ్మకం రాజుల సొమ్ము రాళ్లపాలు అనే సామెతను తిరగరాసేందుకు కొందరు వ్యక్తులు రాత్రి సమయాల్లో కొంతమంది పూజారులను తీసుకువచ్చి పూజలు జరిపి అక్కడక్కడ తవ్వకాలు జరుపుతూ ఉంటారు. రాజులు దాచి ఉంచిన సొమ్మును బయటకు తీయ్యాలని ఆశతో కొందరు పురాతన, పాడుబడిన దేవాలయాలు, రాజుకోటలు ఎంపిక చేసుకుని గుర్తుతెలియని దుండగులు త్రవ్వకాలు జరిపిన ప్రదేశాలు అక్కడక్కడ నేటికీ దర్శనమిస్తూనే ఉంటాయి. ఇలాంటి దురాశతో ఉన్న కొందరు వ్యక్తులు కేతవరం ప్రాంతంలో కృష్ణా నది ఒడ్డున ఉన్న లక్ష్మీ నరసింహ స్వామి గుడి పక్కన రాజుల కోటలో ఆదివారం రాత్రి సమయంలో అక్రమ తవ్వకాలు జరిపిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. కేతవరం కృష్ణానది ఒడ్డున ఉండటంతో పులిచింతల ప్రాజెక్ట్ ముంపు గ్రామాల్లో ఇది ఒకటి. స్థానికులు తెలిపిన వివరాల మేరకు రాజులకోట పాడుబడి ఉండటంతో, పురాతన కాలం నాటి కోట కావడంతో అందులో గుప్తనిధులు ఉంటాయని బావించిన గుర్తు తెలియని దుండగులు ఏకంగా ఆదివారం అర్ధరాత్రి జెసిబితో త్రవ్వాకాలు జరుపుతుండటంతో పెద్ద శబ్దాలు రావడంతో గుడి సమీపంలోని మేరక ప్రాంతంలో స్థానికంగా నివాసం వుంటున్న జాలరులు, పశువులకాపర్లు, పొలాలు సాగు చేస్తున్న రైతులు కొటదగ్గరకు వేళ్ళేసరికి గోతులు తీస్తున్న జెసిబిని, కారును, ట్రాలీని వాహనాన్ని గుర్తుతెలియని వ్యక్తులను స్థానికులు గుర్తించారు. వారు త్రవ్వకాన్ని అడ్డుకునేందుకు ప్రయత్నించగా జెసిబి డ్రైవర్ ఇష్టారాజ్యంగా జెసిబి తొండముతో వున్న బొచ్చును అటు ఇటు త్రిప్పుతూ వారిని బయభ్రాంతులకు గురిచేసారని వారు తెలిపారు. స్థానికులు ప్రతిఘటించడంతో జెసిబితో డ్రైవర్, కొంతమంది వ్యక్తులు కారులో పరారు కాగా త్రవ్వకాలకు వచ్చిన వారిలో ఉన్న ఇద్దరు వ్యక్తులను, ఎ.పి 07 టి డి 0331 నంబరుగల మీని ట్రక్కు వాహనంను స్థానికులు పట్టుకుని సోమవారం ఉదయం బెల్లంకొండ పోలీస్ స్టేషన్లో అప్పగించామని స్థానికులు తెలుపుతున్నారు. స్థానికులు పోలీసులకు అప్పగించిన వారిపై ఎలాంటి చర్యలు తీసుకున్నారో తెలియాల్సి ఉంది.

వైసీపీలోకి బలుసుపాడు టీడీపీ నాయకులు

విశాలాంధ్ర-పెదకూరపాడు : ముఖ్యమంత్రి జగనన్న హయాంలో పేదలకు జరుగుతున్న మంచి చూసి ప్రతిపక్షాల నాయకులు కూడా వైసీపీలో చేరుతున్నారని పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు నంబూరి శంకరరావు అన్నారు. మండల పరిధిలోని బలుసుపాడు గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు ఏకుల కోటి, ఏకుల సురేష్, మేకా కోటేశ్వరరావు, తురకా వజ్రయ్య, జెర్రిపోతు అశోక్, కురగంటి దయబాబు తదితరులు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు సమక్షంలో వైసీపీలో చేరారు. ఎమ్మెల్యే స్వయంగా కండువా కప్పి పార్టీలోకి వారిని ఆహ్వానించారు. ప్రజలకు మేలు చేస్తున్న ప్రభుత్వ పనితీరుతోనే పార్టీలో చేరికలు పెరిగాయని శంకరరావు అన్నారు. రాబోయే రోజుల్లో నియోజకవర్గంలో వైసీపీ జెండా ఎగరడానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బలుసుపాడు మాజీ సర్పంచి బొచ్చు హనుమంతరావు, మండల సచివాలయం సంఘం అధ్యక్షులు మాగులూరి అనిల్ కుమార్, వైసీపీ నాయకులు మందాల సుబ్బారావు, గుండబొమ్మల సాంబశివరావు, ఎంపీటీసీ రాయవరపు ఉమామహేశ్వరరావు, నల్లమేకల సురేంద్ర, వెంకట్రావు, శివయ్య, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

శ్రావణ శుక్రవారం ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-పెదకూరపాడు : మండల పరిధిలోని 75 తాళ్లూరు గ్రామంలో అన్నపూర్ణ సమేత కాశీశ్వర స్వామి ఆలయములో శ్రావణ శుక్రవారం పురస్కరించుకుని భక్తిశ్రద్ధలతో భక్తులచే అన్నపూర్ణాదేవికి కుంకుమ పూజలు నిర్వహించారు. వేద పండితులు నుదురుపాటి హనుమంత శర్మ, హరినాథ్ శర్మ భక్తులచే పూజలు నిర్వహించారు. ఉదయం మహిళా భక్తులు పుణ్య స్థానాలు ఆచరించి జలబిందులతో అభిషేకాలు నిర్వహించారు. అనంతరం లలితా సహస్రనామం భక్తిశ్రద్ధలతో పఠన చేసి విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు పరిసర ప్రాంతం నుంచి భక్తులు శ్రీ అన్నపూర్ణేశ్వరి కాశీశ్వర స్వామికి కృపకు పాత్రులయ్యారు.

మహిళా సంక్షేమం టీడీపీతోనే..

విశాలాంధ్ర-సత్తెనపల్లి : గర్నెపూడిలో శుక్రవారం మహిళా మహాశక్తి కార్యక్రమాన్ని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కన్నా లక్ష్మీనారాయణ ప్రారంభించారు. మహిళా శక్తి వాహనాన్ని కూడా ఆయన ప్రారంభించారు. ముందుగా గ్రామంలోని పోలేరమ్మ తల్లి దేవాలయంలో ఆంజనేయ స్వామి దేవాలయంలో పూజలు, చర్చిలలో ప్రార్ధనలు చేశారు. గ్రామంలో ఉన్న ఎన్టీఆర్, డాక్టర్ కోడెల శివప్రసాద్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. కన్నాకు గ్రామంలోని మహిళలు మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. మహిళలు హారతులు ఇచ్చారు. ఈ సందర్భంగా కన్నా మాట్లాడుతూ టీడీపీ అధికారంలోకి వస్తేనే మహిళా సంక్షేమం జరుగుతుందన్నారు. సైకో ముఖ్యమంత్రిని ప్రజలంతా సాగనంపాలన్నారు. తెలుగుదేశం అధికారంలోకి వస్తే చేపట్టే మహిళా సంక్షేమ పథకాలను ఆయన ప్రజలకు వివరించారు. గ్రామంలోని అన్ని వీధుల్లో మహిళలు, పార్టీ నేతలు, కార్యకర్తలు తిరిగి మహిళా శక్తి కరపత్రాలను ఇంటింటికి పంపిణీ చేశారు. టీడీపీ నాయకులు ఎలినేటి రామస్వామి, ఆళ్ల అమరేశ్వరరావు, ఆళ్ల సాంబయ్య, వందనా దేవి, ఏ.శ్రీనివాసరావు, ఆదాం, కృష్ణ, కట్ట రమేష్, జి.అప్పారావు, కె.శ్రీనివాసరావు, బత్తుల నాగేశ్వరరావు, వెంకటస్వామి, చోటా శీను, సంధ్య, లక్ష్మయ్య, అనురాధ, సుశీల, శ్రావణి, సాహిత్య, జి.వీరయ్య, టి.దాసు, రాఘవ పాల్గొన్నారు.

మణిపూర్ సంఘటనపై ఏఎన్‌యూలో శాంతి ర్యాలీ

విశాలాంధ్ర-గుంటూరు : మణిపూర్‌లో జరుగుతున్న ఆకృత్యాలపై ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో శుక్రవారం విద్యార్థి, పరిశోధక సంఘాల నాయకులు శాంతి ర్యాలీ నిర్వహించి సంఘీభావం తెలిపారు. యూనివర్సిటీలోని గాంధీ విగ్రహం నుంచి మెయిన్ గేట్ వరకు ర్యాలీగా వెళ్లి మానవహారం నిర్వహించారు. మణిపూర్‌లో మహిళలను కాపాడాలని ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టాలని సేవ్ ఇండియా సేవ్ డెమోక్రసీ సేవ్ మణిపూర్ ప్రొటెక్ట్ వుమెన్ ఇన్ మణిపూర్ అంటూ నినదించారు. సుమారు 600 మంది విద్యార్థులు పరిశోధకులు ఈ ర్యాలీలో పాల్గొనడం గమనార్హం. ర్యాలీని ఉద్దేశించి పరిశోధకులు బి.హర్ష, పావనమూర్తి, కోటి యాదవ్, పి.అభిషేక్ తదితరులు మాట్లాడారు. గడిచిన రెండు నెలలుగా మణిపూర్‌లో రెండు వర్గాల మధ్య జరుగుతున్న ఆధిపత్య పోరులో భాగంగా అక్కడ నివసించే ఒక వర్గంపై దాడి చేసి వారిని అమానవీయంగా హింసిస్తుండటం బాధాకరమన్నారు. దేశంలో జరుగుతున్న ఇటువంటి సంఘటనలు భారతదేశ ప్రజాస్వామ్యాన్ని ప్రపంచ దేశాల ముందు తలదించుకునేలా చేస్తున్నాయంటూ విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా మహిళలను నడిరోడ్డుపై వివస్త్రలను చేసి ఊరేగించడం, వారిని శారీరకంగా, లైంగికంగా వేధించటం ఆపై హత్యలు గావించటం శోచనీయమని అన్నారు. ఇటువంటి సంఘటనలు జరుగుతున్నా ప్రభుత్వాలు స్పందించకపోవడం ప్రజాస్వామ్యానికి మాయని మచ్చగా మిగులుతుందని అన్నారు. మణిపూర్‌లో జరుగుతున్న సంఘటనలపై కేంద్రంలో ఉన్న పార్టీలు, మహిళా సంఘాలు, మహిళా కమీషన్లు స్పందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని కోరారు.

బీజేపీ ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేయాలి

విశాలాంధ్ర-గురజాల: గత మూడు నెలలుగా శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తూ మణిపూర్‌లో జరుగుతున్న మారణ హోమానికి మహిళలపై ఆకృత్యాలకు నిరసనగా బిజెపి ప్రభుత్వాన్ని తక్షణమే భర్త రఫ్ చేయాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి షేక్ హుస్సేన్ డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలోని ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీల ఐక్యవేదిక ఆధ్వర్యంలో మణిపూర్‌లో మత వైశ్యమ్యాలను రెచ్చగొడుతున్న బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని హై స్కూల్ వద్ద నుండి స్థానిక బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించిన అనంతరం రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా మణిపూర్ ఘటనపై అసమర్ధ ప్రధాని మోదీ ఇప్పటికైనా నోరు విప్పాలి అంటూ, మణిపూర్లో అల్లర్లకు కారణమైన మోదీ, అమిత్ షా రాజీనామా చేయాలి అంటూ నినాదాలు చేశారు. హుస్సేన్ మాట్లాడుతూ దేశంలో బిజెపి అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో మత విద్వేషాలు రెచ్చగొడుతూ అమాయక ప్రజలను అనేక రకాలుగా మోడీ ప్రభుత్వం ఇబ్బందులకు గురిచేస్తుందని, మణిపూర్‌లో జరుగుతున్న అల్లర్లలో అనేకమంది ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు పాల్గొనడంపై కేంద్ర ప్రభుత్వ పెద్దలు నోరు విప్పి దేశ ప్రజలకు సమాధానం చెప్పాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. తక్షణమే మణిపూర్ ప్రభుత్వాన్ని భర్తరఫ్ చేసి రాష్ట్రపతి పాలన విధించాలని, మణిపూర్లో మహిళలను నగ్నంగా ఊరేగించిన దోషులను కఠినంగా శిక్షించాలని గత మూడు నెలలుగా మణిపూర్‌లో జరుగుతున్న విధ్వంసకాండపై ఇప్పటికీ ప్రధాని మోడీ నోరు విప్పకపోవడంపై హుస్సేన్ మండిపడ్డారు. గత మూడు నెలలుగా మణిపూర్ రాష్ట్రంలో అనేక చర్చిలపైన మసీదుల పైన ప్రార్థన మందిరాలపైన జరుగుతున్న దాడులపై కేంద్ర ప్రభుత్వం స్పందించి తక్షణమే దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. ఇప్పటికైనా మణిపూర్లో శాంతి నెలకొల్పే విధంగా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా హుస్సేన్ కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ బడే జానీ, మైనార్టీ నాయకుడు నాగులు మీరా, న్యాయవాది కత్తి చలమరాజు, నాసర్ సైదా, అన్నపురెడ్డి పిచ్చయ్య, కుక్కమూడి అన్నారావు, ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

శాంతిర్యాలీ జయప్రదం చేయండి

విశాలాంధ్ర-వినుకొండ: మణిపూర్ హింసకు నిరసనగా స్థానిక యేసయ్య పురంలోని ఆల్ ఇండియా క్రిస్టియన్ కౌన్సిల్ రాష్ట్ర నాయకులు ఎంఆర్ రోషన్ కుమార్ చర్చిలో నియోజకవర్గ ట్రెజరర్ జే బుజ్జిబాబు అధ్యక్షతన అఖిలపక్ష సమావేశం శుక్రవారం జరిగింది. ప్రముఖ రాజకీయ పార్టీల నాయకులు ప్రజా సంఘాల నాయకులు క్రైస్తవ సంఘాల నాయకులు వారి అభిప్రాయాలను వివరించారు. మణిపూర్‌లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్దేశపూర్వకంగా దాడులు చేస్తూ హింసను ప్రేరేపిస్తున్నాయని, ఆగస్టు 10వ తేదీన నిరసన ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆల్ ఇండియా క్రిస్టియన్ కౌన్సిల్ నియోజవర్గ అధ్యక్షులు కొత్త డేవిడ్ బిఎస్పీ రాష్ట్ర నాయకులు ఎస్ సాల్మన్ రాజు, సిపిఎం పార్టీ నాయకులు కే హనుమంత్ రెడ్డి బి వెంకటేశ్వర్లు, సిపిఐ నాయకులు ఏ మారుతి వరప్రసాద్, బూదాల శ్రీనివాసరావు, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు ఆర్కే నాయుడు, ఎమ్మార్పీఎస్ నాయకులు ఆర్ ప్రసన్న కుమార్, ముస్లిం నాయకులు, క్రైస్తవ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

పార్టీ నేతలతో అధికారుల సమావేశం

విశాలాంధ్ర-గురజాల: నియోజకవర్గంలోని అన్ని రాజకీయ పార్టీల నేతలతో శుక్రవారం జిల్లా ఎన్నికల అధికారి ఆదేశాల ప్రకారం ఆర్డీవో అద్దెయ్య అధ్యక్షతన అన్ని రాజకీయ పార్టీల నేతలతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది అని తహసీల్దార్ దానియేలు తెలిపారు. ఈ సమావేశంలో రానున్న ఎన్నికలకు సంబంధించి డోర్ టూ డోర్ ఓటర్ సర్వే, చనిపోయిన వ్యక్తుల ఓట్లు తొలగించడం, అడ్రెస్ మార్చుకున్న ఓటర్ల తొలగింపు తదితర అంశాల గురించి రాజకీయ నాయకుల సూచనలు సలహాలు స్వీకరించినట్లు తహసీల్దార్ తెలిపారు. ఈ సమావేశంలో ఎన్నికల అధికారులు, భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి షేక్ హుస్సేన్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గాంధీ, వైస్ చైర్ పర్సన్ మన్నెం ప్రసాదరావు, ఇతర పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

డబుల్ రోడ్డు వేయాలని వాహనదారుల విజ్ఞప్తి

విశాలాంధ్ర-పెదకూరపాడు: పెదకూరపాడు నుంచి సిరిపురం వరకు సింగిల్ రోడ్డుతో అవస్థలు పడుతున్నామని డబల్ రోడ్డు వేయాలని వాహనదారులు విజ్ఞప్తి చేశారు. రోజు నిత్యం గుంటూరు వెళ్లాలంటే వాహన రద్దీతో ఎదురు వచ్చే వాహనాలను దాటాలంటే ప్రమాదం పొంచి ఉందని రోడ్డుకి ఇరువైపులా గుంతలు ఉండటంతో ఎన్నో ప్రమాదాలు జరుగుతున్నాయని వాహనదారులు తెలిపారు. ఆర్అండ్‌బి శాఖ అధికారులు స్పందించి డబల్ రోడ్డు వేయాలని కోరుతున్నారు.

ఆరోగ్య కేంద్రాన్ని ఢిల్లీ బృందం తనిఖీ

విశాలాంధ్ర-రెంటచింతల: స్థానిక ఆరోగ్యకేంద్రాన్ని శుక్రవారం న్యూఢిల్లీ బృందం తనిఖీ చేశారు. వైద్యులు ఎన్ రాజ్కుమార్(కర్నాటక) అక్కమేరి(చైన్నై) అభ్యర్థిలో రెండు రోజులపాటు పిహెచ్సీ రికార్డులను పరిశీలించనున్నారు. రోగులను అందిస్తున్న ఆరోగ్య సేవలు జాతీయ నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ఉన్నారా లేదాని వీరు ప్రధానంగా పరిశీలన చేస్తున్నారు. ప్రసూతి సేవలు, లాబరేటరీ పనితీరు, రోగులను పరీక్షిస్తున్న వైద్యుని సేవలు, రోగులకు ఇస్తున్న మందులు నాణ్యంగా ఉన్నాయా లేదాని గమనిస్తున్నారు. కార్యక్రమంలో పిహెచ్సీ వైద్యులు కృష్ణారెడ్డి, ఎంపీపీ చౌడేశ్వరి, నాగరాజు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

వీఆర్వో కరిముల్లా బాధ్యతల స్వీకరణ

విశాలాంధ్ర-శావల్యాపురం: మండలంలోని శానంపూడి రెవెన్యూ పరిధిలోని మతుకుమల్లి, బొందిలిపాలెం గ్రామాలకు వీఆర్వోగా షేక్ కరిముల్లా స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. సాధారణ బదిలీలలో భాగంగా మతుకుమల్లిలో విధులు నిర్వహిస్తున్న కరిముల్లాను నూజండ్ల మండలం పువ్వాడకు బదిలీ చేస్తూ ఉమ్మడి గుంటూరు జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. కానీ ప్రభుత్వ నిబంధనల ప్రకారం బదిలీ జరగలేదని కరిముల్లా హైకోర్టును ఆశ్రయించి రిట్ పిటీషన్ దాఖలు చేశాడు. పిటిషన్‌ను పరిశీలించిన హైకోర్టు కరిముల్లా బదిలీని రద్దు చేసి మతుకుమల్లిలోనే కొనసాగించాలని ఉత్తర్వులు జారీ చేసింది. దాంతో తహసీల్దార్ జాన్ సైదులు సమక్షంలో మతుకుమల్లి వీఆర్వోగా కరిముల్లా విధులలో చేరారు. కరిముల్లా స్థానంలో వచ్చిన వేణుగోపాల్ నూజండ్ల మండలం పువ్వాడకు బదిలీ చేసినట్లు తహసీల్దార్ తెలిపారు.

అమ్మవారికి లక్ష కుంకుమార్చన

విశాలాంధ్ర-అమరావతి: ప్రముఖ పుణ్యక్షేత్రమైన అమరావతిలో కొలువుతీరి ఉన్న శ్రీ బాల చాముండిక సమేత అమరేశ్వర స్వామివార్ల దేవాలయంలో శుక్రవారం శ్రీ జ్వాలాముఖి అమ్మవారికి శంకరమంచి చంద్రశేఖర్ శర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి లక్ష కుంకుమార్చన గావించారు. ఈ సందర్భంగా భక్తుల పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని సేవించారు. కార్యక్రమంలో ఆలయకార నిర్వహణ అధికారి, ఉన్నతాధికారులు, తదితరులు పాల్గొన్నారు.

డబుల్ లేన్ రోడ్డు పనులు పూర్తి చేయాలి

విశాలాంధ్ర-అమరావతి: బెల్లంకొండ డబుల్ లేన్ రోడ్డు పనులు త్వరగా పూర్తిచేయాలని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అధికారులను ఆదేశించారు. శుక్రవారం అమరావతి మండలంలోని మల్లాది గ్రామం వద్ద జరుగుతున్న రోడ్డు పనులను పరిశీలించారు. పనులు జరుగుతున్న తీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు. నాణ్యత విషయంలో రాజీ పడొద్దని సూచించారు. ఏవైనా సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావాలని. వీలైనంత త్వరగా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. కార్యాక్రమంలో అదికారులు పాల్గొన్నారు.

కంప్యూటర్ బహూకరణ

విశాలాంధ్ర-తాడేపల్లి: 5వ వార్డు నివాసి సిహెచ్.మహాలక్ష్మి విజయవాడ లయోలా కాలేజీలో మొదటి సంవత్సరం బిటెక్ చదువుతోంది. మహలక్ష్మి తల్లి మహానాడు సచివాలయంలో వాలంటీర్‌గా పని చేస్తూ పిల్లలను చదివిస్తుంది. పిల్లలు చదువులకి కంప్యూటర్ అవసరమని ఎమ్మెల్యేకి స్థానిక నాయకుల ద్వారా తెలియజేయాగా ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి స్పందించి శుక్రవారం స్థానిక నాయకులు జెసిఎస్ కన్వీనర్ ఈదులమూడి డేవిడ్ రాజు ద్వారా 30 వేల రూపాయలు ఖరీదు చేసే కంప్యూటర్‌ను వారికి అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థిని మహలక్ష్మి వారి కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే ఆర్కే గారికి కృతజ్ఞతలు తెలిపారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

విశాలాంధ్ర-అద్దంకి : పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని ధర్మవరం హైస్కూల్ ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు వి.సుబ్బారావు అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గ్రీన్ బాపట్ల కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలంలోని ధర్మవరం హైస్కూలులో విద్యార్థులు మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. మన చుట్టూ పరిసరాలు పచ్చదనం ఉండేలా ప్రతి ఒక్కరూ మొక్కల పెంపకం విధిగా భావించడం ద్వారా పర్యావరణ పచ్చదనంగా ఉంటుందని ఆయన అన్నారు. హైస్కూలు ప్రాంగణంలో ఉన్న ప్రతి మొక్కను కాపాడతామని విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రీన్ బాపట్లలో భాగస్వాములు కావాలి

విశాలాంధ్ర-అద్దంకి : గ్రీన్ బాపట్లకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని శాప్‌నెట్ ఛైర్మన్ నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య అన్నారు. గ్రీన్ బాపట్ల కార్యక్రమంలో భాగంగా శుక్రవారం వేలమూరిపాడు రోడ్డుకు ఇరువైపులా మొక్కలు నాటే కార్యక్రమాన్ని కృష్ణచైతన్య ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ ఎస్తేరమ్మ, కమీషనర్ శ్రీనివాసులు, వార్డు కౌన్సిలర్‌లు పాల్గొన్నారు.

పర్యావరణాన్ని పరిరక్షించాలి

విశాలాంధ్ర - చీరాల రూరల్: పర్యావరణాన్ని పరిరక్షించేందుకు మొక్కలు విరివిగా నాటి వాటిని పరిరక్షించాలని ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మీ రమ అన్నారు. చీరాల మండలంలోని పాపాయిపాలెం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో గ్రీన్ బాపట్ల కార్యక్రమంలో భాగంగా మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బందితో పాటు ఉపాధ్యాయులు మేరీశ్యామల, వెంకట్రావు, పాలుట్ల దేవీ సుధ, ముత్యాల నాయుడు, విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

సైడ్ కాలువ నిర్మాణానికి శంకుస్థాపన

విశాలాంధ్ర-మార్టూరు: మండల పరిధిలోని కోలలపుడి ఎస్.సి కాలనీలో శుక్రవారం సైడ్ కాలువల నిర్మాణానికి సర్పంచ్ ఎం.సతీష్ కుమార్ శంకుస్థాపన చేశారు. బాపట్ల పార్లమెంటు సభ్యులు నందిగామ సురేష్ 10 లక్షల నిధులు మంజూరు చేయగా, గ్రామానికి చెందిన సరిమల్ల వేణు బాబు నిర్మాణ కార్యక్రమం చేపట్టనున్నారు. గత 40 ఏళ్ల నుండి ఎస్. సి కాలనీ వాసులు మురుగునీరు వెళ్లే మార్గం లేక దుర్భర జీవితం గడుపుతున్నారని, దీంతో కాలనీవాసులు విముక్తి చెందుతారని సర్పంచ్ ఎం.సతీష్ కుమార్ తెలిపారు. ఆర్. డబ్ల్యు ఎస్ ఏ. ఈ రవి బాబు, సెక్రటరీ లక్ష్మీ,శామ్యూల్,మాజీ సర్పంచ్ గాలి అర్జయ్య, సరిమల్ల శ్రీనివాసరావు, గ్రామస్తులు పాల్గొన్నారు

ఒక మొక్కను దత్తత తీసుకోవాలి

విశాలాంధ్ర-వేటపాలెం: ప్రతి ఒక్కరూ ఒక మొక్కను దత్తత తీసుకోవాలని వేటపాలెం తహశీల్దార్ యూ అశోక్ వర్ధన్ అన్నారు. గ్రీన్ బాపట్ల కార్యక్రమంలో భాగంగా తాసిల్దార్ కార్యాలయం ఆవరణలో శుక్రవారం మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ప్రతి ఒక్కరూ మొక్కలు పెంచి వాతావరణ సముతుల్యతను కాపాడాలని, మొక్కలు పెంచడం వలన కలిగే లాభాలను ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో నేతాజీ, వ్యవసాయ అధికారి కాశీ విశ్వనాథ్, డిప్యూటీ తాసిల్దార్ మహేశ్వరి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ సత్యం, హౌసింగ్ ఏ.ఈ .సుబ్బారావు. హౌసింగ్ సూపర్వైజర్ భాస్కరమ్మ, వీ.ఆర్.ఓ. పురుషోత్తం పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

విశాలాంధ్ర-వేటపాలెం: వేటపాలెం ఎస్సై ఆదేశాల మేరకు వేటపాలెం ఏ.ఎస్.ఐ. డి. సామ్యూల్ పలు కూడళ్లలో సామాజిక తనిఖీలు నిర్వహించారు. హెవీ లోడ్ తో వెళుతున్న ఆటో డ్రైవర్లకు, త్రిబుల్ రైడ్ చేస్తున్న వాహనదారులకు, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనంలో నడుపుతున్న వాహన చోదకులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. వాహనాలు నడిపేటప్పుడు తీసుకోవలసిన తగు జాగ్రత్తలు వారికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వేటపాలెం పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

విశాలాంధ్ర-వేటపాలెం: గ్రీన్ బాపట్ల కార్యక్రమంలో భాగంగా మండలం లోని అక్కయ్యపాలెం గ్రామపంచాయతీ పరిధిలో మండల వ్యవసాయధికారి ఐ కాశీ విశ్వనాథ్ ఆధ్వర్యంలో మండల ఇంచార్జ్ ఎం పి డి ఓ కే నేతాజీ రోడ్డు కిరువైపులా మొక్కల నాటు కార్యక్రమం నిర్వహించారు. మొక్కలకున్న ప్రాధాన్యతను గురించి వారు గ్రామ ప్రజలకు వివరించారు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమం లో గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

మొక్కలు నాటి సంరక్షించాలి

విశాలాంధ్ర-మార్టూరు: పర్యావరణ పరిరక్షణకు అందరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని ఎంపీడీవో కృష్ణకుమారి అన్నారు. గ్రీన్ బాపట్ల కార్యక్రమంలో భాగంగా మండలంలోని పలు గ్రామాల్లో అధికారులు ప్రజాప్రతినిధులు మొక్కలు నాటారు. మండల కేంద్రమైన మార్టూరులో మార్కెట్ యార్డ్ గూడెంల వద్ద ఎంపీడీవో కృష్ణకుమారి, భూక్య శాంతి భాయ్ మొక్కలు నాటారు కోలాల పూడి లో సర్పంచ్ ఎం సతీష్ కుమార్ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు, పచ్చదనం పరిశుభ్రతతో ఎలాంటి వ్యాధులు దరి చేరమని ఆయన అన్నారు.మార్టూరు గ్రామ సర్పంచ్ బుక్యాసుమితాబాయ్ ఉప సర్పంచ్ కాకోలు రామారావు , వైఎస్ఆర్సిపి నాయకులు కాకోలు వెంకటేశ్వర్లు , గడ్డం మస్తాన్వలి , వెలుగు ఏపిఎం రాజరత్నం పంచాయతీ కార్యదర్శి తస్నీరు శ్రీనివాసరావు గ్రామ సచివాలయం 4సెక్రటర. షేక్ మీరావాలిఉపాధి హామీ సిబ్బంది వెలుగు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బాపట్ల జిల్లాను పచ్చతోరణం చేద్దాం

విశాలాంధ్ర - బాపట్ల : పర్యావరణాన్ని పరిరక్షించాలంటే ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటి బాపట్ల జిల్లాను పచ్చ తోరణం చేసుకుందామని కలెక్టరు పి.రంజిత్ బాషా చెప్పారు. వనమహోత్సవంలో భాగంగా బాపట్ల మండలం వెదుళ్లపల్లి ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని శుక్రవారం ప్రారంభించారు. జిల్లా కలెక్టరు పి.రంజిత్ బాషా, బాపట్ల శాసన సభ్యులు కోన రఘుపతి, ఏఎస్పీ పి.మహేష్ కలిసి మొక్కలు నాటారు. జిల్లా అధికారులంతా ఒక్కొక్క మొక్కను వైద్యశాల ఆవరణలో నాటారు. అనంతరం కలెక్టరేట్ ఆవరణలోనూ జిల్లా కలెక్టరు కుటుంబస మేతంగా మొక్కలు నాటారు. తదుపరి కూరగాయల విత్తనాలను ప్రజలకు ఉచితంగా పంపిణీ చేశారు. హరిత బాపట్ల జిల్లాగా రూపురేఖలు మార్చడం కొరకు డ్వామా ఆధ్వర్యంలో 2 లక్షల మొక్కలు ఒకేసారి జిల్లాలో నాటుతున్నామని కలెక్టరు తెలిపారు. ఒక మొక్కకు ప్రాణం పోస్తే జీవితకాలం మనకు ఉపయోగపడుతుందన్నారు. మనం వినియోగించే ప్రతి వస్తువు మొక్కల నుంచి వస్తుందనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గ్రహించాలన్నారు. కాలుష్యాన్ని నియంత్రించడానికి ఉద్యమంలా మొక్కలు నాటుతున్నామన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థలు, ప్రభుత్వ స్థలాలన్నింటిలో మొక్కలు నాటుతున్నామని వివరించారు. మొక్కలు మానవాళికి ఎంతో మేలు చేస్తానన్నారు. ప్రతి మొక్కను జియోట్యాగింగ్ చేస్తున్నామని తెలిపారు. బాపట్ల జిల్లాను పచ్చతోరణంగా చేయడం కోసం భారీ స్థాయిలో ఈ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. డి.ఆర్.డి.ఏ ద్వారా జిల్లా వ్యాప్తంగా 75 వేల కూరగాయల విత్తనాలు ఉచితంగా పంపిణీ చేస్తున్నామన్నారు. మొక్కలు నాటిన తదుపరి

కలెక్టర్ రంజిత్ భాష
ఉద్యమంలా వనమహోత్సవం

వాటిని పరిరక్షించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. తప్పనిసరిగా నీరు పోయాలని ఆయన సూచించారు. బాపట్ల ఎమ్మెల్యే కోన రఘుపతి మాట్లాడుతూ మొక్కలు ప్రజలకు ఎంతో మేలు చేస్తాయని తెలిపారు. మొక్కలు నాటితే మన జీవితానికి ఎంతో మేలు చేస్తాయన్నారు. మొక్కలను సంరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని వివరించారు. ఒక వృక్షాన్ని తొలగిస్తే దానికి బదులుగా 10 మొక్కలు నాటాలని ఆయన సూచించారు. వృక్షాలు మనకు నీడనిస్తాయని, ఆహార పదార్థాలతోపాటు, ఔషధాలను ఇస్తాయన్నారు. తద్వారా పర్యావరణాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు. నాటిన మొక్కలు బ్రతికే వరకు ఒక్కొక్క మొక్కను ఒక్కొక్కరు బాధ్యత తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టరు సిహెచ్. శ్రీధర్, డి.ఆర్.ఓ కె.లక్ష్మీశివజ్యోతి, బాపట్ల ఆర్.డి.ఓ జి.రవీందర్, డ్వామా పి.డి వై.శంకర్ నాయక్, డి.ఆర్.డి.ఏ పీడీ బి.అర్జున్ రావు, వైద్య, ఆరోగ్య శాఖ అధికారిణి ఎస్.విజయమ్మ, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

మణిపూర్ ఘటన బాధాకరం

విశాలాంధ్ర -చీరాల: మణిపూర్‌లో జరిగిన ఘటన అత్యంత బాధాకరమని, ప్రతి ఒక్కరు ఆ సంఘటనను ఖండించాలని ప్రజా వేదిక ఐక్య క్రిస్టియన్ జెఏసి గౌరవ అధ్యక్షుడు మోపర్తి జాన్ అన్నారు. శుక్రవారం పేరాల ఆంధ్ర రత్న మునిసిపల్ హైస్కూలు వెనుక గల దాసి పీటర్ రమేష్ చర్చి ఆవరణలో ప్రజావేదిక,ఐక్య క్రిస్టియన్ జెఏసి ఆధ్వర్యంలో పాస్టర్స్ సెమినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజా వేదిక రాష్ట్ర కార్యదర్శి గుమ్మడి ఏసురత్నం, చీరాల పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యడం రవిశంకర్ మాట్లాడుతూ మణిపూర్ రాష్ట్రంలో జాతుల మధ్య జరుగుతున్న దాడులను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. మణిపూర్‌లో ఉన్న అపారమైన ఖనిజ నిల్వలు దోచుకునేందుకు పక్కా ప్రణాళికతో మత కలహాలు పాలకులు సృష్టించారని, మణిపూర్ ముఖ్యమంత్రి కానీ దేశ ప్రధాని మోదీ కానీ నేటికి నోరు మెదపకుండా ఉండడం సిగ్గుచేటని అన్నారు. భారత దేశ స్త్రీలను వివస్త్రలను చేసి ఉరేగించి హత్యా అత్యాచారాలకు పాల్పడి ప్రపంచ దేశాల ముందు దేశం పరువు తీశారని అన్నారు.ఇటువంటి సంఘటనలు జరగకుండా చూడాల్సిన కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రపంచంతో కనెక్షన్ లేకుండా ఇంటర్నెట్ సేవలు నిలుపుదల చేసారని అన్నారు.ఇప్పటికైనా కేంద్ర,మణిపూర్ రాష్ట్ర ప్రభుత్వాలు సిగ్గు తెచ్చుకొని మణిపూర్ లో శాంతిని నెలకొల్పాలని, భారతీయులందరిని సమాన దృష్టితో చూడాలని అన్నారు.అధిక జనాభా కలిగి,గవర్నమెంట్ లో అత్యధిక శాసన సభ్యులు గల మైతిలు అత్యల్ప ప్రజాలైన కుకీలను ఇళ్లపై పడి అత్యంత పాశవికంగా చంపి, మహిళలను వివస్త్రలను చేసి గ్యాంగ్ రేప్ కి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని అన్నారు. నియోజకవర్గ పాస్టర్లు పాల్గొన్నారు.

పారదర్శకంగా ఓటర్ల సవరణ సర్వే

విశాలాంధ్ర -బాపట్ల : జనాభా సంఖ్య ఆధారంగా స్త్రీ, పురుషుల ఓటర్ల నిష్పత్తిని పరిశీలిస్తున్నామని జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా ఎన్నికల కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లారు. అన్ని జిల్లాల కలెక్టర్లతో ప్రత్యేక సంక్షిప్త సవరణ ఓటర్ల జాబితాపై విజయవాడ నుంచి ఆయన శుక్రవారం వీక్షణ సమావేశం నిర్వహించారు. ఓటర్ల జాబితాలో లింగ భేదాలు పరిగణనలోకి తీసుకుని సర్వే చేస్తున్నామని కలెక్టర్ చెప్పారు. జిల్లాలో జరుగుతున్న ఓటర్ల సవరణ జాబితా ప్రక్రియ, సర్వేపై కమిషనర్ కు వివరించారు. క్షేత్రస్థాయిలో పారదర్శకంగా సర్వే జరుగుతుందన్నారు. బాపట్లలో ఈఆర్వోలు, ఏఈఆర్ఓల నియామకాలు చేపడతామని, అందుకు సంబంధించిన ప్రతిపాదనలు పంపుతామని కలెక్టర్ తెలిపారు. ప్రత్యేక సంక్షిప్త సవరణ ఓటర్ల జాబితా తయారీపై ఇంటింట సర్వే పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ముఖేష్ కుమార్ మీనా ఆదేశించారు. ఏదైనా సమస్యలు వస్తే కచ్చితంగా ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకురావాలని ఆయన సూచన చేశారు. ఈ సమావేశంలో జిల్లా నుంచి కలెక్టర్ తోపాటు డిఆర్ఓ కె.లక్ష్మీశివజ్యోతి, ఎన్నికల పర్యవేక్షకులు కృష్ణ కాంత్ పాల్గొన్నారు.

మొక్కలు నాటి సంరక్షించాలి..

విశాలాంధ్ర - పిట్టలవానిపాలెం : పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పెంచాలని మండల ఎంపీపీ షేక్ బాజీ, రాష్ట్ర రహదారుల డైరెక్టర్ అహ్మద్ హుస్సేన్, తహశీల్దార్ కవిత, ఎంపీడీవో మారుతీ శేషమాంబ తెలిపారు.గ్రీన్ బాపట్ల జిల్లా కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలంలోని చందోలులో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించి వారు మొక్కలు నాటారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెరుగుతున్న వాతావరణ కాలుష్యం, పర్యావరణ పరిరక్షణకు మొక్కల పెంపకం ఏకైక పరిష్కారమార్గమన్నారు.పర్యావరణం బాగుంటేనే ప్రజలందరు క్షేమంగా ఉంటారని అన్నారు.మొక్కలు నాటడం వల్ల స్వచ్ఛమైన గాలిని ఇస్తాయని పర్యావరణానికి ఎంతో దోహద పడతాయని తెలిపారు.మన ఇంటి స్థలాలలో మొక్కలు ప్రతి ఒక్కరు నాటుకోవాలని సూచించారు.మొక్కలు ఉండటం వల్ల మంచి వాతావరణం ఉంటుందని మనసు ప్రశాంతంగా ఉంటుందని తెలిపారు.కాలుష్యాన్ని నివారించి, పర్యావరణ పరిరక్షణలో ఎంతగానో దోహదపడే మొక్కలను నాటడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఈఓపీఆర్డి పద్మజ, గ్రామ సర్పంచ్ గౌరీ దేవి విజయ కుమారి మునీర్, ఎంపీటీసీ-2 కరిమున్నీసా, ఏపీఓ సుభాషిని, ఫీల్డ్ అసిస్టెంట్ సైదా, ఎనర్జీ టెక్నికల్ అసిస్టెంట్ వెంకట్రావ్, తదితరులు పాల్గొన్నారు.

అధికారులు నిర్లక్ష్యం వీడాలి

విశాలాంధ్ర-వేటపాలెం: అధికారుల నిర్లక్ష్యం వల్ల మాఅమ్మగారి కాలు విరిగిపోయిందని నాయునిపల్లి పంచాయతీకి చెందిన యర్రవరపు కొండయ్య అన్నారు. శుక్రవారం ఐకాన్ హాస్పిటల్ ఆవరణలో కొండయ్య మాట్లాడుతూ వేటపాలెం మండలం నాయనిపల్లి పోలేరమ్మ గుడి వెనుక మా నివాసమని,అక్కడ ఎప్పుడు వర్షం పడిన మోకాళ్ళ లోతు నీరు నిలబడుతుందని అన్నారు. ఈ నీరు నిలబడం వలన అనేక ఇబ్బందులు పడుతున్నామని సమస్యను పరిష్కరించాలని పలుమార్లు పంచాయతీ కార్యాలయానికి వినతిపత్రం సమర్పించిన,మండల అభివృద్ధి అధికారి దృష్టికి తీసుకెళ్లిన సమస్యని పరిష్కరించలేదని అన్నారు.అయితే మొన్న,నిన్న కురిసిన వర్షానికి ఇంటిముందు రోడ్డుపై వర్షపునీరు మోకాళ్ళ లోతు నిలువుగా రోడ్డు ఎక్కడ ఉందో గుంట ఎక్కడ ఉందో తెలియక పోవడంతో ఆ నీటిగుంటలో పడి మా అమ్మగారైన యరవరపు వనజాక్షికి తుంటి ఎముక విరిగిందని అన్నారు.అధికారులకు ఎన్ని సార్లు చెప్పుకున్నా ఫలితం లేకపోవడంతో ఈ ప్రమాదం జరిగిందని,చికిత్స కోసం చీరాల ఐకాన్ హాస్పిటల్లో చేరామని శస్త్ర చికిత్స చేయడానికి లక్ష రూపాయలు అవుతుందని డాక్టర్లు తెలిపారని అన్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్య పరిష్కారం చేయాలని కోరారు.

సహజ పద్ధతుల్లో కూరగాయలు పండించుకోవాలి

విశాలాంధ్ర - నిజాం పట్నం : మహిళలు తమ పెరట్లో సహజసిద్ధమైన పద్ధతులతో కూరగాయలను పండించుకోవాలని వైసీపీ నాయకులు మోపి దేవి హరనాథ్ బాబు, జడ్పీటీసీ సభ్యులు నర్రా సుబ్బయ్య, తహశీల్దార్ నెహ్రూ బాబు సూచించారు. శుక్రవారం స్థానిక మండల సమాఖ్య కార్యాలయంలో డిఆర్డిఏ వారి ఆధ్వర్యంలో డ్వాక్రా మహిళలకు కూరగాయల విత్తనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పురుగు మందుల ద్వారా పెంచే కూరగాయలను మన ఆహారంలో తీసుకున్నట్లయితే అనారోగ్యం పాలవుతున్నామని చెప్పారు. ఎటువంటి పురుగుమందులను ఉపయోగించకుండా మన పెరట్లోనే కూరగాయలను పండించుకున్నట్లయితే ఆరోగ్యంగా ఉంటామని చెప్పారు. ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని డ్వాక్రా మహిళలు వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం కృపా సాగర్, సమైక్య అధ్యక్షురాలు శ్రీలక్ష్మి, ఎంపీటీసీ నాజర్ ఖాన్, సర్పంచ్ పోలేరమ్మ, ఉప సర్పంచ్ మార్కండేయులు, ఈఓపీఆర్డీ సునీత, ఏపీఓ శివ పార్వతి, సీసీలు, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి

విశాలాంధ్ర - నిజాంపట్నం : పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పెంచాలని వైసీపీ నాయకులు మోపిదేవి హరనాథ్ బాబు, జడ్పీటీసీ సభ్యులు నర్రా సుబ్బయ్య, తహశీల్దార్ నెహ్రూ బాబు సూచించారు .గ్రీన్ బాపట్ల కార్యక్రమంలో భాగంగా నిజాంపట్నం ఎన్ఆర్ఈజీఎస్ వారి ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటు చేసిన మొక్కలు నాటే కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా వారు పాల్గొని స్థానిక మండల కార్యాలయాల ఆవరణలో మొక్కలు నాటారు. వారు మాట్లాడుతూ పర్యావరణ సమతుల్యత, వాతావరణంలో కాలుష్య నివారణకు మొక్కలు నాటటం ఎంతో అవసరమని చెప్పారు. పర్యావరణపరంగా వచ్చే మార్పుల నుంచి భూమిని కాపాడుకోవటానికి మొక్కలు పెంచడం ఒక్కటే మార్గమనుని, అందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలన్నారు. ప్రజలకు విరివిగా ఆక్సిజన్ అందాలంటే మొక్కలు పెంచాలని సూచించారు. భవిష్యత్తు తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ప్రతి ఇంటి ఆవరణలో మొక్కలు నాటి చెట్లుగా పెంచేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ నాజర్ ఖాన్, సర్పంచ్ పోలేరమ్మ, ఉప సర్పంచ్ మార్కండేయులు, ఏపీఓ శివ పార్వతి, ఏపీఎం కృపా సాగర్, ఈఓపీఆర్డీ సునీత, ఎంఈఓ-2 శేషు గోపాలం, ఎన్ఆర్ఈజీఎస్ - డీఆర్డీఏ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నామట్టి నాదేశం కార్యక్రమం చేపట్టాలి

విశాలాంధ్ర- బాపట్ల: జిల్లాలో నామట్టి నాదేశం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులతో నా మట్టి నాదేశం కార్యక్రమం అమలు పై టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నామట్టి నాదేశం కార్యక్రమాన్ని రూపొందించడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా జిల్లాలోని అన్ని గ్రామ పంచాయితీల్లో 9వ తేదీ నుండి15 వ తేదీ వరకు ,మున్సిపాలిటీ ల్లో 16వ తేదీ నుండి20వ తేదీ వరకు ప్రతి రోజు కార్యక్రమాలు చేపట్టాలన్నారు.జిల్లాలో కార్యక్రమాలు నిర్వహించడానికి షెడ్యూల్ తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో ప్రతి గ్రామ పంచాయితీలో నామట్టి నాదేశం శిలా ఫలకం పెట్టాలన్నారు. గ్రామ పంచాయితీలో ప్రజల చేత ప్రతిజ్ఞ చేయించిసెల్ఫీ తీసి ప్రభుత్వ వెబ్ సైట్ లో పొందుపరచా లన్నారు. జిల్లాలోప్రతి పంచాయతీ, మున్సిపాలిటీల్లో మొక్కలు నాటాలన్నారు. వీరులకు వందనం కార్యక్రమంలో భాగంగా మాజీ సైనికులకు, వీరులకు సన్మానము చేయసలన్నారు. జాతీయ జెండాను ఆవిష్కరించి జెండా వందనం చేయాలన్నారు. జిల్లాలో అన్ని ప్రభుత్వ కార్యాలయాలు,పాఠశాలల పై జాతీయ జెండాను ఎగురవేయా లన్నారు. జిల్లాలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడానికి అధికారులు చర్యలు తీసుకోవాలనిఆయన సూచించారు. ఈటెలి కాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ సి.హ్.శ్రీధర్,జిల్లా రెవెన్యూ అధికారి లక్ష్మి శివ జ్యోతి, సి.పి.ఓ భరత్ కుమార్,జిల్లా పంచాయతీ అధికారి రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

లోకేష్‌తో ముఖాముఖికి తరలిరండి :ఎమ్మెల్యే

విశాలాంధ్ర-మార్టూరు : యువగళం రథసారథి తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తో ముఖాముఖి కార్యక్రమానికి పర్చూరు నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు తరలిరావాలని పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పిలుపునిచ్చారు. పర్చూరు నియోజకవర్గంలోయువగళం పాదయాత్ర లేనందున ఈ నెల 29వ తేదీ శనివారం మధ్యాహ్నం 11.30 నిముషాలకు గుండ్లాపల్లి(గ్రోత్ సెంటర్) విడిది కేంద్రం వద్ద తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంటు అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సారథ్యంలో పర్చూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, తెలుగుదేశం పార్టీ అభిమానులతో యువనేత నారా లోకేష్ కరచాలనం ముఖాముఖి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. కావున నియోజకవర్గంలోని అన్ని గ్రామాల నాయకులు,కార్యకర్తలు, నియోజకవర్గంఅన్ని అనుబంధ సంఘాల రాష్ట్ర కమిటీ సభ్యులు, నియోజకవర్గ కమిటీ సభ్యులు, మండల కమిటీ సభ్యులు, గ్రామ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు, గ్రామ సభ్యులు హాజరుకావాలని కోరారు.

గ్రామాల అభివృద్ధే జగనన్న లక్ష్యం

విశాలాంధ్ర-బల్లికురవ: మారుమూల గ్రామీణ ప్రాంతాలలో సైతం ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు సకల సౌకర్యాలతో గ్రామాల అభివృద్ధి చేయడంలో శక్తివంచన లేకుండా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కృషి చేస్తున్నారని శాపు నెట్ ఛైర్మన్ అద్దంకి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బాచిన కృష్ణ చైతన్య అన్నారు.శుక్రవారం మండల కేంద్రమైన బల్లికురవ నాలుగు రోడ్ల కూడలిలో 50 లక్షల రూపాయల జిల్లా పరిషత్ నిధులతో నూతనంగా నిర్మించనున్న 10 షాపులకు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా చైతన్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పేద బడుగు బలహీన వర్గాల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ,గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా నిరంతరం శ్రమిస్తున్నారు అన్నారు.గతంలో ఎన్నడూ లేని విధంగా గ్రామాలలో గ్రామ సచివాలయాలు,రైతు భరోసా కేంద్రాలు,విలేజ్ క్లినిక్లు ఏర్పాటు చేసి ప్రజలకు సకల సౌకర్యాలు అందించే విధంగా జగనన్న పని చేస్తున్నారన్నారు.కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా నాడు నేడు ద్వారా స్కూళ్ల రూపురేఖలు మారుస్తూ విద్యార్థులకు ఇంగ్లీష్ మీడియం లో బోధన అందిస్తూ,విద్యకు పెద్దపీట వేస్తూ విద్య నేర్చుకునే వారి కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ విద్యార్థులకు జగనన్న మేనమామగా నిలిచారన్నారు.ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా రైతు అధ్యక్షులు చింతల పేరయ్య,ఎంపీడీవో సిహెచ్ కృష్ణ,తాసిల్దార్ రవిబాబు,పంచాయతీరాజ్ ఏఈ హనుమంతరావు,ఎంపీపీ బడుగు శ్రీలక్ష్మి,మండల కోఆప్షన్ సభ్యులు షేక్.శ్రీనువలి,సర్పంచులు ధూళిపాళ్ల బులిరామయ్య,తస్నీరు లేపాక్షి విష్ణు,జూపల్లి రాఘవరావు,జేఎస్ఎస్ మండల ఇన్చార్జి టి.నరేష్,దివ్వ రామాంజనేయులు,దేవినేని కృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
బాపట్ల జిల్లా

పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి

విశాలాంధ్ర-పర్చూరు: ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలని పర్చూరు డివిజన్ ఉపవిద్యాధికారి ఆర్.శ్రీనివాసులు, ఎంపిడిఓ ప్రద్యుమ్నకుమార్, తహశీల్దార్ సంధ్యశ్రీ, మండల విద్యాధికారి వెంకటరామయ్య తెలిపారు. గ్రీన్ బాపట్ల కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ప్రభుత్వ కార్యాలయాల వద్ద ఆయా శాఖల అధికారులు మొక్కలు నాటారు. వారు మాట్లాడుతూ మొక్కలు నాటి వాటిని పెంచటానికి బాధ్యత తీసుకోవాలని తెలిపారు. వాతావరణ సమతుల్యానికి మొక్కలు దోహదపడతాయన్నారు. మొక్కలు పెంచాలని ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఈఓపీఆర్డీ షేక్ గౌస్ మొహిద్దీన్ అలీ, ఏపీఓ బుల్లియ్య, ఏపీఎం లాజరు, సిడిపీఓ సుభద్ర, హెచ్ఎం కేడీవీ ప్రసాద్, బొజ్జా సురేష్, సర్పంచ్‌లు మల్లా అంజమ్మ శ్రీనివాసరావు, తిరుమలేశ్వరరావు, ఉపాధిహామీ సిబ్బంది, వెలుగు సీసీలు, సచివాలయ సిబ్బంది ఉన్నారు.

యువగళం పాదయాత్రలో టీడీపీ సత్తాచాటాలి

విశాలాంధ్ర-అద్దంకి : యువగళం పాదయాత్రలో టీడీపీ సత్తాచాటాలని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ పిలుపునిచ్చారు. ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర ఈనెల29న అద్దంకి నియోజకవర్గంలోకి ప్రవేశిస్తుందని, 30వ తేది సాయంత్రం అద్దంకిలో బహిరంగ సభ జరుగుతుందని తెలిపారు. ఈకార్యక్రమానికి నేతలు,కార్యకర్తలు పెద్దఎత్తున తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక కామేపల్లి కళ్యాణ మండపంలో మండలంలోని టీడీపీ నాయకులు, కార్యకర్తలతో ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలానికి పది వేల మంది వరకు తరలివచ్చేలా నేతలు సిద్ధం కావాలన్నారు. అన్ని గ్రామాలలో మహిళలను కూడా ఈయాత్రకు తీసుకురావాలన్నారు .రెండు రోజుల పాటు లోకేష్ మన నియోజకవర్గంలో ఉంటారన్నారు. దీని ద్వారా అద్దంకి టీడీపీకి కంచుకోట అనే నమ్మకాన్ని అందరూ నిలబెట్టాలన్నారు. అనంతరం లోకేష్ బసచేసే అద్దంకి మేదరమెట్ల రోడ్డు ప్రక్కన ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తున్న ప్రాంతంలో ఏర్పాట్లను ఆయన పర్యవేక్షించారు.

ముఖాముఖి కార్యక్రమానికి తరలిరండి

విశాలాంధ్ర-యద్దనపూడి: యువగళం రథసారథి తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఈ నెల 29వ తారీకు మధ్యాహ్నం 11.30 నిముషాలకు గుండ్లాపల్లి(గ్రోత్ సెంటర్) విడిది కేంద్రం వద్ద తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంటు అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సారథ్యంలో పర్చూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, తెలుగుదేశం పార్టీ అభిమానులతో యువనేత నారా లోకేష్ కరచాలనం ముఖాముఖి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తరలి రావాలని టిడిపి నాయకులు నల్లపునేని రంగయ్య చౌదరి, రాయపాటి సీతయ్య,కనపర్తి నాగేశ్వరరావు, గుదే తారకరామారావు, తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్చూరు నియోజకవర్గంలో యువగళం పాదయాత్ర లేనందున నాయకులు కార్యకర్తలతో ఈ ఆత్మీయ సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు . మండలంలోని అన్ని గ్రామాల నాయకులు,కార్యకర్తలు, మండలంలోని అన్ని అనుబంధ సంఘాల రాష్ట్ర కమిటీ సభ్యులు, కమిటీ సభ్యులు, నియోజకవర్గ కమిటీ సభ్యులు, మండల కమిటీ సభ్యులు, గ్రామ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు, గ్రామ సభ్యులు హాజరుకావాలనీ కోరారు.

మహిళా మార్ట్‌లో నిత్యావసర వస్తువులు

విశాలాంధ్ర - చీరాల రూరల్: చీరాల నియోజకవర్గ ప్రజలకు అన్ని రకాల నిత్యావసర వస్తువులు సరసమైన ధరలకు చేయూత మహిళా మార్ట్‌లో లభిస్తాయని స్థానిక శాసన సభ్యులు కరణం బలరామ కృష్ణమూర్తి అన్నారు. మండలం లోని ఈపురుపాలెం వంతెన వద్ద మహిళా మార్ట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళల చేత నిర్వహించబడే ఈ మార్టు నందు అన్ని రకాల వస్తువులు అందుబాటులో ఉంటాయని అన్నారు. సరస మైన ధరలకు నాణ్యమైన వస్తువులు అందిస్తున్నారని తెలిపారు. నియోజక వర్గ ప్రజలు ఇటువంటి మార్ట్ లను ఆదరించాలని కోరారు. నాణ్యతా ప్రమాణాల కనుగుణంగా వస్తువులు అందించి వినియోగదారుల అభిమానాన్ని చూరగొనాలని ఆకాంక్షించారు. అనంతరం జగనన్న పచ్చతోరణం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో చీరాల నియోజక వర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కరణం వెంకటేష్, సెర్ప్ సిఈఓ ఇంతియాజ్, డీ ఆర్ డీ ఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ అర్జునరావు, ఆర్ డీ ఓ సరోజినీ, ప్రాజెక్ట్ డైరెక్టర్ మహిత, ఎంపీడీఓ నేతాజీ, తహశీల్దార్ ప్రభాకర రావు, వెలుగు ఏపీఎం సుబ్బారావు, అధికారులు, సిబ్బంది, వైకాపా నాయకులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటండి పర్యావరణాన్ని రక్షించండి

విశాలాంధ్ర - బల్లికురవ : ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటడం ద్వారా పర్యావరణనీ రక్షించుకోవచ్చు అని తద్వారా స్వచ్ఛమైన గాలి ఆహ్లాదకరమైన వాతావరణం ఉంటుందని శాప్ నెట్ చైర్మన్ అద్దంకి నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బాచిన కృష్ణ చైతన్య అన్నారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గ్రీన్ బాపట్ల కార్యక్రమంలో గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా మండల పరిధిలోని అన్ని గ్రామాలలో ఆయా గ్రామాల సర్పంచులు,ఎంపీటీసీలు ఆధ్వర్యంలో సుమారు 9000 మొక్కలను నాటారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చైతన్య పాల్గొని గుంటుపల్లి కేజీబీవీ పాఠశాలలో మొక్కలు నాటారు.ఈ సందర్భంగా చైతన్య మాట్లాడుతూ ప్రాణకోటికి జీవనాధారమైన మొక్కలను సంరక్షించవలసిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందన్నారు.ప్రకృతి ప్రకోపిస్తే విలయం ఏ రూపంలో ఉంటుందో ప్రత్యేకించి చెప్పనవసరం లేదని,మొక్కలను సంరక్షించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని ఆ మొక్కే రేపటి భావి తరాలకు జీవనాధారం అన్నారు.ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా రైతు అధ్యక్షులు చింతల పేరయ్య,ఏపీఓ బాలకృష్ణ నాయక్,ఎంపీడీవో సిహెచ్ కృష్ణ,తాసిల్దార్ రవిబాబు,మండల వ్యవసాయ అధికారి ఎస్విపి కుమారి,ఆయా గ్రామాల సర్పంచులు,విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.